PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 203 | విజయవాడ, మంగళవారం 27 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 27 February 2024 | Rs

స్వదేశంలోనే పరాయి వాళ్లమయ్యాం

- పంజాబ్‌-హర్యానా సరిహద్దుల్లో రైతుల ఆవేదన

7

టెస్టుల్లో భారత్‌ జైత్రయాత్ర

8

- వరుసగా 17వ సిరీస్‌ కైవసం
- నాల్గో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపు

8 మంది ఎమ్మెల్యేలపై

అనర్హత వేటు

- స్పీకర్‌ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి అసెంబ్లీలో ఎనిమిదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేశారు. ఈ మేరకు తమ్మినేని సీతారాం సోమవారం ఆదేశాలు ఇచ్చారు. టిడిపి నుండి వైసిపిలో చేరిన ఎమ్మెల్యేలు మద్దాల గిరి (గుంటూరు వెస్ట్‌), వల్లభనేని వంశీ (గన్నవరం), వాసుపల్లి గణేష్‌ (విశాఖ సౌత్‌), కరణం బలరాం (చీరాల), వైసిపి నుండి టిడిపిలో చేరిన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్‌), ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ), మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి), ఆనం రాంనారాయణరెడ్డి (వెంకటగిరి)లను అనర్హులుగా ప్రకటించారు. 26వ తేదీ నుండి అనర్హత అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయా పార్టీల ఫిర్యాదు మేరకు పలుసార్లు పిలిపించి మాట్లాడిన స్పీకర్‌ సోమవారం తుది నిర్ణయం తీసుకున్నారు. వేర్వేరు కారణాలతో గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించడంతో మొత్తం తొమ్మిది మంది సభ్యులు ఖాళీ అయ్యారు. దీంతో సభ్యుల సంఖ్య 166కు తగ్గింది. మొత్తం అసెంబ్లీలో 175 స్థానాలు ఉన్నాయి. తెలుగుదేశంలో చేరిన వైసిపి సభ్యులపై వేటు పడుతుందని అందరూ భావించారు. వైసిపిలో చేరిన టిడిపి సభ్యులపై ఇప్పట్లో వేటు వేయకపోవచ్చని అనుకున్నారు. ఎన్నికలు దగ్గర పడటం, పదవి కాలవ్యవధి కూడా తక్కువగానే ఉండటంతో స్పీకర్‌ రెండు పార్టీలకు చెందిన సభ్యులను అనర్హులుగా ప్రకటించారు.



'అనంత' న్యాయ సాధన సభలో మాట్లాడుతున్న మల్లికార్జున ఖర్గే

రాష్ట్రానికి

పదేళ్లుగా అన్యాయం

- మోడీతో ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ప్రమాదం
- తొలి గ్యారంటీగా ప్రతి పేద కుటుంబానికి నెలకు ఐదు వేలు
- ఆంధ్రా హక్కులు సాధించే వరకు వెనుతిరగను : వై.ఎస్‌ షర్మిల
- బిజెపి గద్దె దిగక తప్పదు : శ్రీనివాసరావు, రామకృష్ణ

'అనంత' న్యాయ సాధన సభలో మల్లికార్జున ఖర్గే

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

'పదేళ్లుగా రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోంది. కేంద్రం నుండి న్యాయంగా రావాల్సిన ఒక్క రూపాయి కూడా ఆంధ్రాకు రాలేదు. అయినా చంద్రబాబు, జగన్‌, పవన్‌ ప్రశ్నించడం లేదు. ముఖ్యమంత్రులుగా చంద్రబాబు, జగన్‌ రాష్ట్రాన్ని అన్ని విధాల దివాళా తీయించారు.'అని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్‌ అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని జూనియర్‌ కళాశాల మైదానంలో సోమవారం నాడు న్యాయ సాధన సభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఖర్గేతోపాటు పిసిసి అధ్యక్షురాలు వైఎస్‌.షర్మిల పలువురు సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే కన్నడ, ఇంగ్లీషు, హిందీ భాషల్లో ప్రసంగించగా, సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్‌.రఘువీరారెడ్డి తెలుగులోకి అనువదించారు. ఖర్గే మాట్లాడుతూ రాష్ట్రానికి బిజెపి చేసిన అన్యాయాన్ని, దాన్ని ఏమాత్రం ప్రతిఘటించకుండా దాసోహమన్న తెలుగుదేశం, వైసిపి, జనసేనల తీరును తీవ్రంగా విమర్శించారు. 'బిజెపి అంటే బాబు, జగన్‌, పవన్‌,' అని అన్నారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకున్నా మోడీకి వైసిపి, టిడిపి, జనసేనలు సాగిల పడుతున్నాయన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో దేశంలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలని, ఆ లెక్క ప్రకారం రాష్ట్రంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పారు. ఆ ఉదోగాలు ఇవ్వకుండా, యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నా ఎందుకు వంగి దండాలు పెడుతున్నారని జగన్‌, చంద్రబాబు, పవన్‌ కల్యాణ్‌లను ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేదని, కనీస నిధులు కూడా విడుదల చేయలేదని అయినా బిజెపిని ఎందుకు వెనకేసుకు వస్తున్నారని నిలదీశారు. మోడీ మాయమాటలతో దేశాన్ని మోసం చేస్తున్నారని, బాబు, జగన్‌లు రాష్ట్రాన్ని ఆయనకు తాకట్టు పెడుతున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌, వామపక్షాలను గెలపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో కాంగ్రెస్‌ బలహీనంగా ఉందని ఆరోపించే మోడీ, తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. మోడీ వల్ల ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా బిజెపి పూర్తి చేసిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను చూసి మోడీ భయపడుతున్నారని అన్నారు. 'రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్‌ పార్టీ ఇస్తున్న తొలి హామీగా ఇందిరమ్మ అభయం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు ఐదు వేలు అందజేస్తాం' అని ఆయన ప్రకటించారు.

పుట్టింటి హక్కుల సాధన కోసమే ...

పిసిసి అధ్యక్షురాలు వైఎస్‌.షర్మిల మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన హక్కులన్నింటిని సాధించేంత వరకు తాను వెనకడుగు

మిగతా 2లో

క్విట్‌ డబ్ల్యుటిఓ

- గర్జించిన రైతాంగం
- దేశవ్యాపితంగా ట్రాక్టర్‌ పరేడ్‌
- డబ్ల్యుటిఓ దిష్టిబొమ్మల దగ్ధం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అబుదాబిలో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) సమావేశ ప్రారంభ రోజున భారత్‌లో "క్విట్‌ డబ్ల్యుటిఒ" నినాదం పెద్దయెత్తున మార్మోగింది. 500కిపైగా రైతు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంయుక్త కిసాన్‌ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపు మేరకు సోమవారం దేశవ్యాపితంగా 400 జిల్లాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులపై రైతులు ట్రాక్టర్స్‌ మార్చ్‌లు నిర్వహించారు. పంజాబ్‌, హర్యానా రాష్ట్రాల్లో రైతులు ఎక్కడికక్కడ రోడ్లెక్కి కేంద్ర ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వం రైతు ఉద్యమంపై సాగిస్తున్న అణచివేతకు వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'క్విట్‌ డబ్ల్యుటివో డే' లోభాగంగా ప్రపంచ వాణిజ్య సంస్థ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. పంజాబ్‌లో రైతులు డబ్ల్యుటివో దిష్టిబొమ్మతోబాటు కేంద్ర, హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మలతో శవయాత్ర నిర్వహించి ప్రధాన రోడ్ల కూడళ్లలో దగ్ధం చేశారు. రైతుల డిమాండ్లను పరిష్కరించడానికి బదులు ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్రంలో మోడీ ప్రభుత్వం, హర్యానాలో బిజెపి ప్రభుత్వం యత్నిస్తున్నాయని వారు ధ్వజమెత్తారు. డబ్ల్యుటిఒ ఒప్పందం నుండి వ్యవసాయ రంగాన్ని బయటకు తీసుకురావాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో సంపన్న దేశాలు తెచ్చే ఒత్తిళ్లకు భారత్‌ తలొగ్గరాదని వారు డిమాండ్‌ చేశారు. పంజాబ్‌- హర్యానా అంతర్‌ రాష్ట్ర సరిహద్దుల్లోని శంభు- అంబాలా, ఖనోరి-జింద్‌ ప్రాంతాల్లో ఈ నెల 13 నుంచి నిరసన శిబిరాల్లో ఉన్న రైతులు కూడా జాతీయ రహదారిపై ట్రాక్టర్లను అడ్డంగా నిలిపి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కెఎం నేతలు మాట్లాడుతూ పంజాబ్‌ను ఏకాకిని చేసి దేశంలోని మిగతా ప్రాంతాల్లో ఎన్నికల

మిగతా 7లో

శంభు సరిహద్దులో డబ్ల్యుటిఓ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న రైతులు

బాబు చేసింది సున్నా!

- శాంతిపురం సభలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి
- 'కుప్పం'కు కృష్ణా జలాలు విడుదల
- 57 నెలల్లో చెప్పింది చేశామని ప్రకటన

రామకుప్పం మండలం రాజుపేట వద్ద బటన్‌ నొక్కి కృష్ణా జలాలను విడుదల చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - రామకుప్పం, శాంతిపురం (చిత్తూరు జిల్లా)

'14 సంవత్సరాల పాలనలో చంద్రబాబు రాష్ట్రాని, కుప్పం నియోజకవర్గానికి చేసింది ఏంటంటే ఒకే ఒక పెద్ద సున్నా' అని ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రామకుప్పం మండలం రాజుపేట వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో హంద్రీ నీవా సుజల స్రవంతి ద్వారా తరలించిన కృష్ణా జలాలకు సిఎం జగన్‌ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుప్పం బ్రాంచ్‌ కాలువకు నీటిని విడుదల చేశారు.మరింత నీటి స్టోరేజి కోసం సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వతంగా చెక్‌పెట్టేలా రూ.535 కోట్లతో మరో ఐదువేల ఎకరాలకు సాగునీరు అందించేలా రెండు కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం శాంతిపురం గుండుశెట్టిపల్లెవద్ద జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ '5 ఏళ్ల పాటు ఎంఎల్‌ఎగానూ, 14 ఏళ్ల పాటు సిఎంగానూ పనిచేసిన బాబు సొంత నియోజకవర్గానికి కృష్ణానీటిని తీసుకురాలేదు. మీ బిడ్డ జగన్‌ కేవలం 57 నెలలో తీసుకు వచ్చాడు' అని చెప్పారు. 'కొండలు, గుట్టలు దాటుకుని 672 కిలోమీటర్ల పాటు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం నియోజకవర్గానికి నీళ్లందించడాన్ని చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలి.' అని అన్నారు. చంద్రబాబు హయాం లో కుప్పం బ్రాంచి కెనాల్‌ ఆయనకు ఆదాయ వనరుగా ఉంటే,తమ ప్రభుత్వ హయంలో ప్రజలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేశామన్నారు. 2022, సెప్టెంబర్‌ 23న కుప్పం నియోజక వర్గ ప్రజలకు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు చెప్పారు. కుప్పం, పలమనేరు నియోజక వర్గాల్లో 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. కుప్పంలో 87,941

మిగతా 7లో

జగన్‌ దోచుకు తిన్నారు

- శ్రీకాకుళం సభలో చంద్రబాబు
- విభజన కంటే వైసిపి పాలనలోనే నష్టం ఎక్కువని విమర్శ

ప్రజాశక్తి -శ్రీకాకుళం ప్రతినిధి

'రాష్ట్రాన్ని జగన్‌ దోచుకు తిన్నారు. ప్రజలకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచుకు తిన్నారు.' అని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక 80 అడుగుల రోడ్డులో సోమవారం నిర్వహించిన రా కదలి రా బహిరంగ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలను జగన్‌ మోసం చేశారని అన్నారు. 'ఇప్పుడు మీ ఓటుతో వైసిపిని చిత్తు,చిత్తుగా ఓడించాలి. బంగాళాఖాతంలో కలపాలి' అని సభకు హాజరైన వారినుద్దేశించి బాబు అన్నారు. రాష్ట్ర విభజన కంటే జగన్‌ రివర్స్‌ పాలనలోనే ఎక్కువ నష్టపోయామని చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో ఎపి, తెలంగాణ మధ్య తలసరి ఆదాయం వ్యత్యాసం 35 శాతం ఉంటే... 2019 నాటికి దానిని 27 శాతానికి తగ్గించామన్నారు. జగన్‌ వచ్చిన తర్వాత అది 44 శాతానికి చేరిందని, రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఏడాదికి రూ.80వేల చొప్పున ఆదాయం కోల్పోయాడని చెప్పారు. జగన్‌ ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లిందని విమర్శించారు. బటన్‌ నొక్కి, సహజ వనరులు మింగేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రూ.8 లక్షల అప్పు భారాన్ని ప్రభుత్వం మోపిందన్నారు. ఏటా జనవరిలో జాబ్‌ కేలండర్లు విడుదల చేస్తామని చెప్పిన జగన్‌, ఐదు జనవరి నెలలు గడిచినా ఇవ్వలేదని అన్నారు. రాబోయే జనవరిలో ఎక్కడ ఉంటారో తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజలకు బస్సులు, రోడ్లు లేకపోయినా ఎన్నికల్లో తిరగడానికి రూ.20 కోట్లతో బుల్లెట్‌ ప్రూఫ్‌ బస్సులను కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఘనత జగన్‌దన్నారు. ఉత్తరాంధ్రను గంజాయి, నేరాలకు రాజధానిగా మార్చేశారని చెప్పారు. జగన్‌ ఉత్తరాంధ్ర ద్రోహి అని, ఇక్కడి ఉన్న భూములు, గనులపై ప్రేమ తప్ప ఈ ప్రాంతంపై కాదని చెప్పారు. విశాఖలో రూ.40 వేల కోట్లు విలువైన భూములను కొట్టేశారని చెప్పారు. విశాఖ నుంచి పరిశ్రమలు పారిపోయాయని, మెట్రో ప్రాజెక్టు వెనక్కి వెళ్లిపోయిందని అన్నారు. విశాఖ స్టీల్‌

మిగతా 7లో

సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

అవుట్‌సోర్సింగ్‌, కాంట్రాక్ట్‌ కార్మికులకు

వేతనాల పెంపు

- రమణదీక్షితులుపై వేటు
- టిటిడి పాలకమండలి నిర్ణయాలు

ప్రజాశక్తి - తిరుమల

టిటిడిలోని వివిధ విభాగాల్లో అన్‌స్కిల్డ్‌, సెమీస్కిల్డ్‌, స్కిల్డ్‌, హైలీస్కిల్డ్‌ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్‌, కాంట్రాక్టు, అవుట్‌ సోర్సింగ్‌ ప్రాతిపదికన పనిచేస్తున్న తొమ్మిది వేల మందికి వేతనాలు పెంచుతు న్నట్లు టిటిడి చైర్మన్‌ భూమన కరుణాకరరెడ్డి వెల్లడించారు. ఈ ప్రాతిపదికన ఒక్కొక్కరికి రూ.మూడు వేల నుంచి పది వేల వరకూ పెరిగే అవకాశం ఉందన్నారు. సిఎం జగన్‌, టిటిడిపై విమర్శలు చేసిన రమణ దీక్షితులును గౌరవ ప్రధాన అర్చకుని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఆయన వివరించారు. ఇక నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమల పెద్ద

మిగతా 7లో

రాష్ట్రంలో 46 రైల్వే స్టేషన్లకు శంకుస్థాపన

- దేశవ్యాపితంగా మరో 509 స్టేషన్లను కూడా
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎన్నికల ముంగిట శంకుస్థాపనల మీద శంకుస్థాపనలతో బిజీబిజీగా ఉన్న మోడీ ప్రభుత్వం సోమవారం అమృత భారత్‌ రైల్వే స్కీమ్‌ను వర్చువల్‌గా ప్రారంభించింది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 46 స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ పనులకు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే దేశవ్యాపితంగా మరో 509 స్టేషన్లకు కూడా ఆయన ఆన్‌లైన్‌ ద్వారా శంకుస్థాపన చేశారు.

రాష్ట్రంలో రూఫ్‌ప్లాజా, షాపింగ్‌జోన్‌, ఫుడ్‌కోర్టు, పిల్లల ఆట ప్రదేశం మొదలైన సౌకర్యాలతో స్టేషన్లను నగర కేంద్రాలుగా తీర్చిదిద్దడం, ప్రవేశ, నిష్క్రమణలకు వేర్వేరు మార్గాలు, బహుళ అంతస్తుల పార్కింగ్‌, లిఫ్ట్‌, ఎస్కలేటర్‌, ఎగ్జిక్యూటివ్‌ లాంజ్‌., వెయిటింగ్‌ ఏరియా, ట్రావలేటర్‌, వికలాంగులకు సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు.

విజయనగరంలోని బిసికాలనీ ప్రాంతంలోని మ్యాంగో యార్డు నుంచి రైల్వే ట్రాక్‌ దాటేందుకు వీలుగా రూ.48.98 కోట్లతో వంతెన పనులకు, కొత్తవలసలో రూ.18.77 కోట్లు, చీపురుపల్లిలో రూ.21 కోట్లతో, బొబ్బిలిలో రూ.16 కోట్లతో, పార్వతీపురం రూ.14.76 కోట్ల పనులకు, శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం దూసి, ఊసవానిపేట, పైడివర్లు, నౌపడ, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఎంపి కింజరాపు రామ్మోహన్‌ మాట్లాడుతూ.. అమృత భారత్‌ రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా కుర్దా రైల్వే డివిజన్‌ పరిధిలోని శ్రీకాకుళం జిల్లాలోని మూడు రైల్వేస్టేషన్లలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. శాసనసభ స్పీకర్‌ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు రైల్వే సేవలు మరింత చేరువయ్యేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలంలో మినుమలమూడి, గొల్లపాలెం, దొరవారి సత్రంలలో ఏర్పాటు చేసిన బ్రిడ్జిల నిర్మాణాల వద్ద చెన్నై సదరన్‌ రైల్వే డివిజన్‌ డిఆర్‌ఎం సింగ్‌ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిత్తూరు అర్బన్‌లో రైల్వేస్టేషన్‌ ఆధునీకరణకు రూ.14 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని చిత్తూరు అభివృద్ధి వేదిక నాయకులు తెలిపారు.

ఎపిలో స్టేషన్లతో బాటు దేశవ్యాపితంగా మరో 509 స్టేషన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ. తమ ప్రభుత్వం మూడో పదవీ కాలం జూన్‌లో ప్రారంభమవుతుందని జోస్యం చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టులకు మరిన్ని నిధులు ఖర్చు చేస్తామని చెప్పారు.భారతీయ రైల్వే మొత్తంగా పెద్ద ఎత్తున మార్పులకు గురవుతోందని, స్కూళ్లు, కాలేజీలకు వెళ్ళేవారికి, 35ఏళ్ళలోపు వారికి లబ్ది చేకూరేలా చర్యలు వుండబోతున్నాయన్నారు.

అమృత భారత్‌ రైల్వే స్కీమ్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

ప్రభుత్వ జోక్యం మరింత పరిమితం చేస్తాం

వ్యాపార వాణిజ్యంలో ప్రభుత్వ జోక్యం అత్యంత తక్కువగా వుండేలా చూస్తామని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. . ప్రజల సంక్షేమానికి మాత్రమే ప్రభుత్వం పనిచేయాలి తప్ప ఇతర వ్యవహారాల్లో జోక్యం వుండరాదని, అటువంటి



సముద్రంలోకి కొట్టుకుపోయిన ఫ్లోటింగ్‌ బ్రిడ్జి ముందు భాగం

తెగిపోయిన ఫ్లోటింగ్‌ బ్రిడ్జి

- ప్రారంభించిన రెండో రోజే ఘటన
- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నం బీచ్‌లో వియంఆర్‌డిఎ ఆధ్వర్యాన నిర్మించి ఆదివారం ఉదయం రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ అట్టహాసంగా ప్రారంభించిన ఫ్లోటింగ్‌ బ్రిడ్జి (నీటిపై తేలియాడే వంతెన) రెండో రోజునే తెగిపోయింది. పర్యాటకులను ఆకట్టుకునేందుకు సాగరతీరంలో సుమారు 25 మీటర్ల మేర రూ.1.60 కోట్ల వ్యయంతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ బ్రిడ్జి సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో రెండుగా విడిపోయింది. సుమారు వంద మంది సందర్శకులు నిలబడే విధంగా రూపొందించిన ఈ ఫ్లాట్‌ ఫాం విడిపోయి సముద్రంలో వంద మీటర్ల దూరం కొట్టుకుపోయింది. ఆ సమయంలో సందర్శకులు ఎవరూ ఆ బ్రిడ్జిపై లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అప్రమత్తమైన నిర్వాహకులు మరమ్మతులు చేసే పనిలో పడ్డారు. తాళ్లు నాణ్యతగా లేకపోవడమే ఘటనకు కారణమై ఉంటుందని బీచ్‌ సందర్శకులు అనుమానం వ్యక్తం చేశారు. బ్రిడ్జిపై నడిచేందుకు పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.70 టికెట్‌ నిర్ణయించారు.

ఇది మాక్‌ డ్రిల్లు : అధికారుల వివరణ

ఫ్లోటింగ్‌ బ్రిడ్జి తెగిపోయిందనేది దుష్ప్రచారమేనని వియంఆర్‌డిఎ కమిషనర్‌, జిల్లా కలెక్టర్‌ డాక్టర్‌ ఎ.మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. సముద్ర ప్రవాహాల తీవ్రత రీత్యా ఫ్లోటింగ్‌ బ్రిడ్జ్‌ నిర్వాహకులు 'టి' పాయింట్‌ (వ్యూ పాయింట్‌)ను బ్రిడ్జి నుంచి విడదీసి దాని పటిష్టతను పరిశీలించే నిమిత్తం ఏంకర్లకు దగ్గరగా జరిపి నిలిపి ఉంచామని పేర్కొన్నారు.

బిజెపి వ్యతిరేక శక్తులకు

'అనంత' ఉత్సాహం!

- రాష్ట్రంలో ఊపందుకోనున్న 'ఇండియా వేదిక'
- ఎన్నికల అజెండాగా ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, విభజన హామీలు

ప్రజాశక్తి-అమరావతి

కాంగ్రెస్ పార్టీ అనంతపురంలో సోమవారం నిర్వహించిన బహిరంగసభ విజయవంతం కావడం రాష్ట్రంలోని బిజెపి వ్యతిరేక పార్టీలు, శక్తులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ సభకు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి శ్రీనివాసరావు, కె రామకృష్ణ హాజరయ్యారు. తమిళనాడు నుండి ఇండియా వేదికలో కీలక భాగస్వామిగా ఉన్న విసికె పార్టీ నాయకులు కూడా ఈ సభలో పాల్గొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని మిగిలిన బిజెపి వ్యతిరేక పార్టీలు, లౌకిక శక్తులను కలుపుకుపోవడానికి గట్టి కృషి జరుగుతున్నట్లు సమాచారం. దీంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఇండియా వేదిక కార్యక్రమాలు ఊపందుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి, దానితో జతకట్టిన జనసేన.. బిజెపికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడటానికి సిద్ధపడని విషయం తెలిసిందే. వీటిలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో జనసేన భాగస్వామిగా ఉంది. మైనార్టీలపై దాడులను ప్రతిఘటించే విషయంలోనూ ఆ మూడు పార్టీలు మూగనోము పట్టాయి. రాష్ట్రంలో ఒక్క ఎంపి స్థానం కూడా లేకపోయినప్పటికీ అన్ని బిల్లులకూ బిజెపికి మద్దతు లభిస్తోంది.

ఈ వాతావరణాన్ని మార్చడానికి సిపిఎం, సిపిఐతోపాటు ఇతర వామపక్ష పార్టీలు, అభ్యుదయ, లౌకిక శక్తులు పోరాడుతూ వచ్చాయి. వారందరి నిరంతర కృషి ఫలితంగానే ప్రత్యేక హోదా, విభజన హామీల అంశం ప్రజానీకంలో చర్చనీయాంశంగా ఉంది. ఏళ్ల తరబడి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం కార్మికుల నేతృత్వంలో కొనసాగుతోంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు తమ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు. వైసిపి, టిడిపి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ బిజెపికి వంతపాడుతుండటంతో ఈ అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఈ అంశాలను విస్మరించడమేగాక ఎన్నికల ప్రచారాన్ని కూడా వ్యక్తుల చుట్టూ తిప్పి వ్యక్తిగత విమర్శలతో ఆ పార్టీలు ఇప్పటికే సరిపుచ్చుతున్న సంగతి తెలిసిందే. అయితే, రాష్ట్రంలో ఇండియా వేదిక కార్యక్రమాలు ఊపందుకునే కొద్దీ ఈ పరిస్థితి మారనుంది. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, పోలవరం వంటి అంశాలు బలంగా ముందుకొచ్చే అవకాశం ఉంది. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో దీనితో పాటు మిగిలిన అంశాలను కూడా ఇండియా వేదిక పార్టీలు ప్రజల్లోకి తీసుకుపోయే అవకాశం ఉంది. అదే జరిగితే, ఇప్పటి వరకు వీటిని విస్మరించి ఇతర అంశాల చుట్టూ తిరుగుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కూడా పెదవి విప్పక తప్పని స్థితి ఏర్పడుతుంది. సోమవారం అనంతపురంలో జరిగిన సమావేశంలోనే ఈ అంశాలను కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రస్తావించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.

రాష్ట్రానికి పదేళ్లుగా అన్యాయం

సభలో అభివాదం చేస్తున్న షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

వేయనని అన్నారు. ' నా పుట్టింటి హక్కుల సాధన కోసమే నేను కాంగ్రెస్ లో చేరా. ఏ పార్టీలో అయినా చేరడానికి నాకు హక్కు ఉంది. చెల్లెలు అని కూడా చూడకుండా నా మీద దాడులు చేయిస్తున్నారు. డబ్బులు పోసి సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నారు. ఒకప్పుడు ఇదే చెల్లెలు 3,200 కిలోమీటర్లు పాదయాత్ర చేసింది. బాయ్... బాయ్ బాబూ అంటూ ఉద్యమం చేసింది. మీ కోసం ఇదే చెల్లెలు అప్పుడు అంత కష్టం చేస్తే ... ఇప్పుడు నా మీద, నా భర్త మీద నిందలు వేస్తున్నారు.' అని షర్మిల చెప్పారు. 'అయినా, వైఎస్‌ఆర్ బిడ్డ భయపడదు. ఆంధ్ర రాష్ట్ర హక్కులు సాధించే వరకు వెనకడుగు వేయను' అని చెప్పారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిజెపిని ఎప్పుడూ వ్యతిరేకించేవారని, అటువంటి బిజెపికి జగన్ ఎందుకు బానిస అయ్యారని ఆమె ప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటనష్టపోతే రైతులను ఆదుకునేందుకు నాలుగు వేల కోట్లతో మరో నిధిని ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఈ ఐదేళ్లలో ఎందుకు వాటిని అమలు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం చేసే పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్ తేల్చే ఎన్నికలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను అటో... ఇటో తేల్చబోయే ఎన్నికలు త్వరలో జరగనున్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో మతత్వ బిజెపిని గద్దె దించాలన్నారు. ఇండియా వేదిక బిజెపికి సమాధి కట్టడానికి సిద్ధమైందని తెలిపారు. విభజన హామీలను అమలు చేయని బిజెపి, దానికి మద్దతుగా నిలిచిన వైసిపి, టిడిపి, జనసేనలను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ నియంత పాలన సాగుతోందన్నారు. అక్కడా... ఇక్కడా రెండు ప్రభుత్వాలు కూడా పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధిని విస్మరించి మతతత్వంతో ముందుకొస్తున్న బిజెపిని, దానికి మద్దతుగా రాష్ట్రంలో నిలిచిన పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాకూర్, సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మేము సిద్ధం-మా బూత్ సిద్ధం సభతో ఎన్నికలకు సమాయత్తం

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాల్‌లో వైసిపి మంగళవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మేము సిద్ధం-మా బూత్ సిద్ధం' సభతో పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సమాయత్తం అయ్యేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం సజ్జలతో కలిసి శాసనమండలి ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సజ్జల మాట్లాడుతూ.. ఈ సభలకు నియోజకవర్గ, పట్టణ స్థాయి, మండల, బూత్‌స్థాయి నాయకులను కలిపి దాదాపు 2,700 మంది హాజరవుతారని అన్నారు. టిడిపి, జనసేన సర్దుబాట్లు అతుకులబొంత తరహాలో తయారైందని విమర్శించారు. వారితోపాటు మంగళగిరి పార్టీ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి, నాయకులు నారాయణ మూర్తి, చల్లా మధు తదితరులు ఉన్నారు.

క్విట్ డబ్ల్యుటిఒ

మద్దతు ధర కల్పించాలని, లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ర్యాలీలు

గన్నవరంలో ట్రాక్టర్ ర్యాలీ చేపట్టిన నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

వ్యవసాయ రంగంలో వాణిజ్య సంస్థల ప్రవేశాన్ని, డబ్ల్యుటిఒ ఒప్పందాలను వ్యతిరేకిస్తూ, మద్దతు ధరల చట్టం చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నిరసనలు తెలిపారు. పలుచోట్ల డబ్ల్యుటిఒ ఒప్పంద ప్రతులను దగ్ధం చేశారు.

కృష్ణా జిల్లా గన్నవరంలో ట్రాక్టర్, బైకు ర్యాలీలు నిర్వహించారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా బస్టాండ్ వరకు వెళ్లి, తిరిగి పురవీధుల్లో గుండా గాంధీ బొమ్మ సెంటర్ కు చేరుకుంది. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, మన దేశ రైతులకు వ్యతిరేకంగా ఉన్న డబ్ల్యుటిఒ (ప్రపంచ వాణిజ్య ఒపందం)ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు. తెనాలిలో నిర్వహించిన ర్యాలీలో ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, టిడిపి, బిజెపి పార్టీలు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పి వైఫల్యం చెందాయని విమర్శించారు. పెదకాకానిలో జాతీయ రహదారిపై నిర్వహించిన నిరసనలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్రాపు సూర్యనారాయణ పాల్గొని ప్రసంగించారు.

పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన ర్యాలీలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతపురం టవర్‌క్లాక్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు బళ్లారి చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. నంద్యాలలో నూనెపల్లె, కోవెలకుంట్ల కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏలూరులో డబ్ల్యుటిఒ ఒప్పంద ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సిఐటియు కార్యాలయం నుంచి ప్రకాశం చౌక్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఒంగోలులో కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్‌టిసి డిపో వరకు ర్యాలీ చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వర్మ పాల్గొన్నారు.

అనకాపల్లిలోని నెహ్రూ చౌక్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద రైతు, కార్మిక సంఘాలు ధర్నా చేశాయి.

శ్రీవారి హుండీ ఆదాయం 5.5కోట్లు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి హుండీకి భారీగా ఆదాయం సమకూరింది. 2024 ఫిబ్రవరి 25వ తేదీ ఆదివారం రోజున తిరుమల హుండీకి రూ. 5.09 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేటస్థానం వెల్లడించింది. తిరుమలకు దేవస్థానానికి ఇంత ఆదాయం రావడం ఈ నెలలో రెండోసారి కావడం విశేషం. స్వామి వారిని 76,577 మంది సందర్శకులు దర్శించుకున్నారు. 23,656 మంది తలనీలాలు సమర్పించారు. సర్వ దర్శనం టోకెన్లు లేని సందర్శకులు దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది.

ఒప్పందాలన్నింటినీ మినిట్స్‌లో చేర్చాలి

- ఎపి ఆశా వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశావర్కర్ల సమస్యలపై ఎపి ఆశా వర్కర్స్ యూనియన్‌తో చర్చించిన అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం మినిట్స్‌లో చేర్చాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె పోషమ్మ, కె ధనలక్ష్మి సోమవారం కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలపై తమ యూనియన్‌తో చర్చించిన అంశాలపై రూపొందించిన మినిట్స్ కాపీని తమకు అందించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మినిట్స్‌లో చర్చించిన అంశాలు చాలా వరకు లేవని, అన్ని అంశాలనూ చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్, దహన సంస్కారాలకు రూ.20 వేలు ఆర్థికసాయం, సంక్షేమ పథకాల వర్తింపు, రూ.60 వేలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి ప్రధాన అంశాలను మినిట్స్‌లో చేర్చలేదని, తక్షణమే ఈ డిమాండ్లతో మినిట్స్ కాపీని సవరించానన్నారు.

గర్భం దాల్చిన 'నారాయణ' విద్యార్థిని

- వ్యాయామ ఉపాధ్యాయుడి అరెస్టు

ప్రజాశక్తి-మధురవాడ (విశాఖపట్నం)

విశాఖపట్నం జిల్లా మధురవాడలోని నారాయణ స్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గర్భం దాల్చింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసు లు సోమవారం కేసు నమోదు చేశారు. దీనికి సంబంధిం చి ఎసిపి సిహెచ్.వివేకానంద కథనం ప్రకారం... పోతినమల్లయపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కారుషెడ్ సమీపంలో ఉన్న నారాయణ పాఠశాలలో మధురవాడకు చెందిన బాలిక తొమ్మిదవ తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో బి.దుర్గాప్రసాద్ పిఇటిగా విధులు నిర్వహిస్తున్నాడు. బాలికకు మాయమాటలు చెప్పి గత ఏడాది డిసెంబర్‌లో పిఇటి తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. గత కొద్ది రోజుల నుంచి బాలిక అనారోగ్యంగా ఉండడాన్ని గమనించిన ఆమె తల్లి వైద్యులకు చూపించారు. బాలిక గర్భవతి అని వైద్యులు చెప్పడంతో ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిఇటి దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎసిపి తెలిపారు. నిందితునికి ఏడాదిన్నర క్రితమే వివాహమైనట్లు ఎసిపి చెప్పారు.

రవాణా రంగ సమస్యలు పరిష్కరిస్తేనే ఓటు అడిగే హక్కు

ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

సదస్సులో మాట్లాడుతున్న ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించే వారికే డ్రైవర్ల ఓటు అడిగే హక్కు ఉంటుందని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య అన్నారు. విశాఖపట్నం జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం రవాణా రంగ కార్మికుల సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా లక్ష్మయ్య హాజరై మాట్లాడారు. రోడ్డు రవాణా డ్రైవర్లకు సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటు, సెక్షన్ 106 (1,2), మోటారు ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019, జిఒ 21 రద్దు, ఓలా, ఉబర్ తరహా ప్రత్యామ్నాయ యాప్ ఏర్పాటు, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు ఇస్తామని చెప్పే పార్టీలకు మాత్రమే డ్రైవర్లను ఓటు అడిగే హక్కు ఉంటుందన్నారు. రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణికులకు సేవలందించే వారిలో డ్రైవర్లది కీలకమని తెలిపారు. గతంలో ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యం కారణమైతే గరిష్టంగా రెండేళ్ల శిక్ష ఉండేదని, ఇప్పుడు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన సెక్షన్ 106 (1) (2) ప్రకారం పదేళ్ల జైలు, రూ. ఏడు లక్షల జరిమానా విధించేలా నిబంధనలు తయారుచేసిందన్నారు. ఇప్పటివరకు ప్రమాదాలు జరిగిన వెంటనే స్టేషన్‌లోనే బెయిల్ తీసుకునే అవకాశం ఉండేదని, కొత్త చట్టంలోని నిబంధనల వల్ల కోర్టులో బెయిల్ కోసం ఎదురు చూడాల్సి వస్తుందని తెలిపారు. 2019లో జిఒ 21 మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టంలో భారీగా జరిమానాలు పెంచినా ప్రమాదాలు తగ్గలేదు సరికదా 2022లో ప్రమాదాలు పెరిగాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయని తెలిపారు. ప్రమాదాలకు అసలు కారణాలను పరిష్కరించకుండా, శిక్షలు పెంచితే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పడం మోసగించడమేనని పేర్కొన్నారు.

ప్రభుత్వాలకు మోటారు కార్మికుల ద్వారా రూ.లక్షల కోట్లు వస్తున్నా, వారి సంక్షేమానికి ఎటువంటి చట్టమూ లేదన్నారు. డ్రైవర్లు ఏ విధమైన ప్రమాదానికి గురైనా ఆ కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయమూ అందడంలేదని తెలిపారు. డ్రైవర్లకు రక్షణ కల్పించేలా కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విశాఖ జిల్లా మోటారు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బి జగన్, అధ్యక్ష, కార్యదర్శులు శివ, జి అప్పలరాజు, క్యాబ్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, పోలినాయుడు మాట్లాడారు.

ఎన్‌ఎఒబిలో ఎల్‌అండ్‌టి కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-రాంబిల్లి (అనకాపల్లి జిల్లా)

కనీస వేతనం, పిఎఫ్, బోనస్, ఓటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ న్యావల్ అల్టర్‌నేట్ ఆపరేటింగ్ బేస్ (ఎన్‌ఎఒబి) నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ఎల్‌అండ్‌టి కార్మికులు సోమవారం సమ్మెకు దిగారు. కనీస సౌకర్యాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. ముందుగా సుమారు 300 మంది కార్మికు లు నేవీ ప్రధాన గేటు నుంచి రాంబిల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి, అక్కడే నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు, సిఐకి సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు మాట్లాడుతూ.. ఐదేళ్ల సర్వీసు ఉన్న కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వడం లేదని, పదివేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్న ఈ ప్రాంతంలో ఒక్క క్యాంటిన్ మాత్రమే ఏర్పాటు చేయడంతో కార్మికులకు నాణ్యమైన భోజనం అందడం లేదని తెలిపారు. ఈ సమస్యలను సెంట్రల్ లేబర్ కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించక పోవడంతో కార్మికులు సమ్మె చేపట్టారన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎల్‌అండ్‌టి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వర రావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మికులతో అదనపు పనిగంటలు చేయించు కుంటున్నా అదనపు వేతనం ఇవ్వడం లేదని,తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి టెట్

- 2,67,559 మంది దరఖాస్తు
- సమీప కేంద్రాల్లో గర్భిణులకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. మార్చి 6వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే పరీక్షలకు 2,67,559 మంది దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. మొత్తం 120 పరీక్షా కేంద్రాలను అన్ని వసతులతో సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్రంతోపాటు తెలంగాణలో 3, కర్ణాటకలో 3, తమిళనాడులో 2, ఒడిశాలో 2 చొప్పున పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ నెల 27 నుంచి మార్చి ఒకటి వరకు పేపర్-1ఎ ఉదయం, మధ్యాహ్నం పూట జరుగుతాయని పేర్కొన్నారు. పేపర్-2ఎ మార్చి 2, 3, 4, 6 తేదీల్లో రెండు పూటలా, పేపర్-1బి మార్చి 5వ తేదీ ఉదయం, పేపర్-2బి మధ్యాహ్నం జరుగుతాయని వెల్లడించారు. ఉదయం పూట 9:30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిశీలనకు 26 మంది పాఠశాల విద్యాశాఖ సీనియర్ అధికారులను నియమించామని తెలిపారు. ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించే సమయంలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఉదయం 7:30 నుంచి సాయంత్ర 7 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. గర్భిణి అభ్యర్థులకు సమీప పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాసే అవకాశాన్ని కల్పించామని వెల్లడించారు. అభ్యర్థులు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్లి సమాచారం ఇవ్వాలని సూచించారు.

అంగీకరించిన అంశాలపై జిఓలివ్వాలి

- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమ్మె కాలంలో అంగీకరించిన అంశాలపై ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులివ్వాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోరింది. స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టరును యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, కార్యదర్శి దీప్తి మనోజ్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వివిధ జిల్లాల్లోని సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. వివిధ జిల్లాల్లో డిసెంబరు నుంచి సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారి కుటుంబాల్లో మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని తెలిపారు. 2021 నుంచి రిటైర్మెంటు అయిన వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. వివిధ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో రాజకీయ వేధింపులు వల్ల తొలగించిన వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలని, అనకాపల్లి సిడిపిఒ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమ్మెకాలంలో అంగీకరించిన అన్ని డిమాండ్ల ఫైల్ ప్రోసెస్‌లో ఉన్నట్లు వారికి డైరెక్టరు హామీ ఇచ్చారు.

రోడ్లు రక్తసిక్తం

వేర్వేరు ప్రమాదాల్లో పదిమంది మృతి

ప్రజాశక్తి- యంత్రాంగం

రోడ్లు రక్తసిక్తం అయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి, సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో రాష్ట్రానికి చెందిన పది మంది మృతి చెందారు. వీరిలో బాపట్ల జిల్లాకు చెందిన ముగ్గురు, కాకినాడ జిల్లాకు చెందిన ఒకరు, అన్నమయ్య జిల్లాకు చెందిన ముగ్గురు, కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు ఉన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన 25 మంది వ్యవసాయ కార్మికులు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం...

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో పంక్చర్ కారణంగా రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని విశాఖ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వేగంగా ఢీకొట్టింది. ఆ తర్వాత ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బాపట్లకు జిల్లా నక్కబొక్కలపాడుకు చెందిన లారీ డ్రైవరు దాసరి శివప్రసాద్ (43), ఆయన సోదరుడు దాసరి కిశోర్ (37), లారీ క్లీనర్ బండి నాగయ్య (27), స్థానికుడు మలికి లోవరాజు (30) అక్కడికక్కడే మృతి చెందారు.

అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని పట్టు పరిశ్రమ పరిశోధన కేంద్రం వద్ద లారీని మోటర్ బైక్ ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన గంగాభవాని (32), కృష్ణబాబు (22), వినీత (4) మృతి చెందారు. వీరంతా సరస్వతిపల్లి గ్రామానికి చెందిన వారు.

కర్ణాటక రాష్ట్రంలోని దావణగెరె సమీపంలో ఆదివారం అర్ధరాత్రి టెంపో వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ముగ్గురు మిరప రైతులు మృతి చెందారు. వారిలో కర్నూలు జిల్లా నాగలాపురం గ్రామానికి చెందిన మస్తాన్ (50), పెద్ద యంకన్న (45), మంత్రాలయం మండలం సింగరాజనహళ్లి గ్రామానికి చెందిన ఈరన్న (35) ఉన్నారు. మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగ మార్కెట్‌కు తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

25 మంది వ్యవసాయ కార్మికులకు గాయాలు

వ్యవసాయ కార్మికులతో వెళ్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణ శివారులోని గుంతకల్లు రోడ్డులో చాకలి వంక వద్ద బోల్తా పడింది. బొలెరో ముందు టైరు పగిలిపోవడంతో జరిగిన ఈ ప్రమాదంలో 25 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

వజ్రకరూరు ఎస్‌సి కాలనీకి చెందిన వీరంతా మిరప పంట కోత కోసం వెళ్తున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : వి.శ్రీనివాసరావు

ప్రమాదంలో గాయపడి అనంతపురం సర్వజన ఆసుత్రిలో చికిత్స పొందుతున్న వ్యవసాయ కార్మికులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు పరామర్శించారు. వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా నాయకులు ఓ.నల్లప్ప ఎం.బాలరంగయ్య, ఆర్‌వి.నాయుడు, రామిరెడ్డి, ప్రకాష్, వలీ బాబు, సురేష్, జీవ, రాజు ఉన్నారు.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో ఘటనా ప్రాంతంలో చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు

కూలీల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

అనంతపురం జిల్లాలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వ్యవసాయ కూలీలతో వెళ్తున్న వాహనం బోల్తాపడి 40 మంది గాయపడ్డారని, ఈ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించి, తీవ్రంగా గాయపడ్డవారికి రూ.5 లక్షలు, పాక్షికంగా గాయపడ్డవారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. వజ్రకరూరు మండలం సాల్తూరు గ్రామంలో ప్రభుత్వం ఉపాధి పనులు పెట్టకపోవడంతో గ్రామంలోని వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఉపాధి పనులు పెట్టుంటే పేదలకు ఈ ప్రమాదం జరిగేది కాదన్నారు. ప్రభుత్వమే ఈ ప్రమాదానికి బాధ్యత వహించి వారికి ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని డిమాండ్ చేశారు.

కుప్పానికి నీళ్లంటూ జగన్ అబద్ధాలు

- సాగునీటి రంగంపై చర్చకు రావాలని సవాల్: చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా జలాలను 672 కిలోమీటర్ల నుంచి కుప్పానికి తనే తెచ్చానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం అబద్ధాలకు పరాకాష్ట అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఎన్నికల ముందు డ్రామాలు చేస్తున్నారని సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల కోసం టిడిపి ప్రభుత్వం రూ.400 కోట్లకు పైగా ఖర్చు చేసి 87 శాతం పనులు పూర్తిచేసిందని తెలిపారు. జగన్ కేవలం రూ.30 కోట్లు ఖర్చు చేసి ఐదేళ్లలో 10 శాతం పనులను పూర్తి చేశారని పేర్కొన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి తమ ఐదేళ్ల పాలనలో రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. పులివెందులలో నీళ్లివ్వలేక పంటలు ఎండబెట్టి కుప్పంలో నీళ్లంటూ షో చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే బాధితులను ఆదుకోకుండా కుప్పాన్ని ఉద్ధరిస్తావా? అని జగన్‌ను ప్రశ్నించారు. సాగునీటి రంగంలో నాడు-నేడు జరిగిన పనులపై శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఏ ప్రాజెక్టుపై అయినా చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. బాబాయి వివేకా హత్య విషయంలో ఐదేళ్లుగా సమాధానం చెప్పలేని జగన్ హత్యా రాజకీయాలపై కుప్పం వెళ్లి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

మోడీది ప్రచారార్భాటం

- ఎప్పుడో ప్రారంభమైన ఎయిమ్స్‌కు ప్రధాని ప్రారంభోత్సవం
- బిజెపితో పొత్తులో రాష్ట్ర ప్రయోజనాలేమిటో

టిడిపి చెప్పాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీది అంతా ప్రచారార్భాటమే తప్ప, రాష్ట్రానికి చేసిందేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. 2019లోనే మంగళగిరిలోని ఎయిమ్స్ ప్రారంభమై వైద్య సేవలందుతున్నాయని తెలిపారు. దానికి ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించి రాష్ట్రానికి ఏదో చేసినట్టు ఎన్నికల ముందు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. అనంతపురంలోని గణేనాయక్ భవనంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని వివరించారు.

ఎయిమ్స్‌కు రూ.1,600 కోట్ల నిధులు అవసరం కాగా, రూ.420 కోట్లు మాత్రమే ఇప్పటి వరకు ఖర్చు పెట్టారని తెలిపారు. అక్కడ సిబ్బంది తక్కువగా ఉన్నారని, వారే మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. తామేదో చేసినట్టు చెప్పుకునేందుకు ప్రారంభమైన దానికి మరోమారు ప్రారంభోత్సవం చేయడం శోచనీయమన్నారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా ఇవ్వలేదని, పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, అన్ని విధాలా కేంద్రం మోసం చేసిందని గుర్తు చేశారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఇప్పటి నాలుగుసార్లు శంకుస్థాపనలు చేశారు తప్ప, పనులు ముందుకు జరగలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి... జందాల్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించి శంకుస్థాపన చేశారన్నారు. అది కూడా ముందుకు సాగలేదని వివరించారు. అంతకు మునుపు కడప ఉక్కు పరిశ్రమ కోసం కేటాయించిన ఓబుళాపురం గనులను ఇప్పుడు జిందాల్ సంస్థకు కేటాయించారని తెలిపారు. ముందు నుంచి అడుగుతున్న విశాఖ ఉక్కు పరిశ్రమకు ఇప్పటి వరకు గనులు కేటాయించలేదన్నారు. వైద్య రంగానికి జిడిపిలో 2.57 శాతం కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్నా 0.57 శాతమే కేటాయించారని తెలిపారు. దీనివల్ల ప్రజలపై వైద్య ఖర్చుల భారం పెరుగుతోందన్నారు. 76 శాతం వైద్య ఖర్చులను ప్రజలే సొంతంగా భరించాల్సి వస్తోందని తెలిపారు. ఢిల్లీలో రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తోందన్నారు. ఐదు దఫాలుగా చర్చలు జరిగినా ఫలితం లేదని వివరించారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించడంపై చూపుతున్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్రం బిజెపి చూపడం లేదన్నారు.

ఎన్నికల సమయంలో మతోన్మాదాన్ని పెంచే విధంగా మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మొన్నటి వరకు శ్రీరాముడి పేరుతో రాజకీయం చేశారని, ఇప్పుడు శ్రీ కృష్ణుడు, పరమేశ్వరుడు పేరుతో రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి బిజెపితో టిడిపి జతకడుతోందని విమర్శించారు. అమిత్ షాతో చంద్రబాబు జరిపిన రహస్య చర్చలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వారి చర్చల్లో రాష్ట్ర ప్రయోజనాలేమున్నాయో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలతోపాటు కలిసొచ్చే లౌకిక పార్టీలతో కలసి పోటీ చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా నాయకులు నల్లప్ప, బాలరంగయ్య, రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు పాల్గొన్నారు.

స్థానికంగానే పట్టాలివ్వాలని పేదల ధర్నా

- అరెస్టులు, ఉద్రిక్తత

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుపతి శివారు ప్రాంతమైన మంగళం పరిధిలో తమకు శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని చిందేపల్లిలో జగనన్న ఇంటి పట్టాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ పేదలు సోమవారం ధర్నా చేపట్టారు. మంగళం పరిధిలోని చెన్నాయిగుంట వద్ద పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు మంగళం బిటిఆర్ కాలనీ నుంచి చెన్నాయిగుంట వరకు పేదలు ర్యాలీ చేపట్టారు. చిందేపల్లిలో వద్దు...మంగళంలోనే పట్టాలు ఇవ్వాలని దారి పొడవునా నినాదాలు చేశారు. ర్యాలీని బిటిఆర్ కాలనీ వద్దే పోలీసులు అడ్డుకున్నారు. చెన్నాయిగుంట సర్వే నెంబర్ 195/2లో గల 41 ఎకరాల భూమిలో అక్రమంగా మట్టిని దోపిడీ చేసి రూ.కోట్లు పోగేసిన వారిపై చర్యలు తీసుకోలేని వారు, పేద ప్రజల పోరాటాలకు అడ్డుతగులుతారా? అని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. దీంతో వారిని అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజును అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. వారిపై సిఐ శ్రీకాంత్‌రెడ్డి దురుసుగా వ్యవహరించడంపై సిపిఎం నాయకులు, ఇళ్ల పట్టాల లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగరాజుతో సహా సుమారు 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని కోరుతూ తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. దీంతో ఆందోళనకారులను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వి. నాగరాజు మాట్లాడుతూ.. మంగళం ప్రాంతంలోనే ఇళ్ళ స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే ట్రయినింగ్ అకాడమీకి కేటాయించిన స్థలంలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు.

సిపిఎం కార్యదర్శి నాగరాజును ఈడ్చుకెళ్తున్న పోలీసులు.

ఖండించిన సిపిఎం రాష్ట్ర కమిటీ

తిరుపతిలో జగనన్న ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేస్తున్న పట్టాదారులను అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఇళ్లు కట్టిస్తానని ప్రగల్భాలు పలుకుతున్న వైసిపి ప్రభుత్వం ముందు కేటాయించిన స్థలాన్ని మార్పు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తుడా క్వార్టరు, మంగళం పరిధిలోనే లబ్ధిదారులకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ పోరాటంలో అరెస్ట్ అయిన వి.నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవకృష్ణ, శ్రామిక మహిళా కన్వీనర్ ఆర్.లక్ష్మి, నగర కమిటీ నాయకులు బుజ్జీ, బి.రవి, బి.వెంకటేష్‌తో సహా 30 మందిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల మరణాలపై సమగ్ర దర్యాప్తు జరపండి

- డిప్యూటీ సిఎం ఇంటి ముందు విద్యార్థుల బైఠాయింపు

ప్రజాశక్తి - సాలూరు

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎంలను నియమించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ సిఎం, రాష్ట్ర గిరిజన మంత్రి రాజన్నదొర ఇంటి ముందు విద్యార్థులు బైఠాయించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నగరంలోని బోసుబొమ్మ జంక్షన్ నుంచి మెయిన్‌రోడ్ మీదుగా మంత్రి ఇంటి వరకూ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.రాజు, కార్యదర్శి డి.పండు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి వార్డెన్లను సస్పెన్డ్ చేయడం అన్యాయమన్నారు. మరణించిన విద్యార్థులకు చెందిన కుటుంబసభ్యులకు ఐటిడిఎలో ఉద్యోగం, పది లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో మంజూరైన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను ప్రారంభించాలని కోరారు. అనంతరం రాజన్నదొరకు పిఎకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.గంగారాం, అఖిల్, సహాయ కార్యదర్శి సిహెచ్.సింహాచలం, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం ఇంటి ముందు బైఠాయించిన విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు

బాబు బెయిల్ రద్దు పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఉంచుకుని అధికారులను బెదిరిస్తున్నారని ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, రంజిత్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులను చంద్రబాబు కుటుంబం బెదిరిస్తోందని, వెంటనే బెయిల్ రద్దు చేయాలని కోరారు. అందుకు సంబంధించిన వివరాలతో ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్ దాఖలు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 'చంద్రబాబు కుటుంబం ఒక డైరీలో అధికారుల పేర్లు నమోదు చేస్తోంది. వారు అధికారంలోకి వస్తే అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోంది. ఈ కేసులో బెయిల్ మంజూరు తరువాత అనేక పరిణామాలు చోటుచేసు కున్నాయి. నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయి. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి' అని ముకుల్ రోహత్గీ పేర్కొన్నారు. ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికీ తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. మార్చి 19న తదుపరి విచారణ చేపట్టనున్నట్లు ప్రకటించింది.

వంద తులాల బంగారం చోరీ

ప్రజాశక్తి - జియ్యమ్మవలస (పార్వతీపురంమన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం ఖడ్గవలసలో భారీ చోరీ జరిగింది. వంద తులాల బంగారు, నగదును దోచుకున్నారు. బాధితుల కథనం మేరకు.. స్థానిక వెంకటలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లు యజమాని కిమిడి శ్రీరామమూర్తి నాయుడు ఇంట్లో సోమవారం తెల్లవారుజామున సుమారు ఐదు గంటల ప్రాంతంలో సిసి కెమెరాలు, డివిఆర్ బాక్సులు దొంగలు తొలగించారు. వెనక వైపు నుంచి తలుపు ఇంట్లోకి చొరబడ్డారు. నిద్రలో ఉన్న భార్యాభర్తల కాళ్లు, చేతులు కట్టేసి బీరువాలోని సుమారు వంద తులాల బంగారం, రూ.50 వేలు నగదు దోచుకున్నారు. పోలీసులకు చెబితే మీ రైస్ మిల్లును పేల్చివేస్తామని దొంగలు బెదిరించారు. దొంతి నుంచి తేరుకున్న బాధితులు గరుగుబిల్లి పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్‌టీంను రప్పించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతంలో సంకిలి గ్రామంలో ఇదే తరహాలో దొంగతనం జరిగింది. ఈ దోపిడీకి స్థానికంగా ఎవరైనా సహకరిస్తున్నారా? అన్న కోణంలో దర్యాప్తు చేపట్టామని పాలకొండ డిఎస్‌పి జివి కృష్ణారావు తెలిపారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2023-24 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 26/02/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-03-2024 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, Andhra Pradesh - 531 001, Ph. No. 08924-222910:- 13536400035513,13536400029649.
Br. Anantapur: Ganesham Enclave, Ground Floor, Old no: 18-77, TS No:1924-1&1925, Uma Nagar, Old Town, Ananthapur- 515 001 Ph- 9515301985 :- 23416400001914,23416400002904,23416400002979,23416400002987,23416400003282,23416400004306,23416400004553,23416400006871,23416400007150.
Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari-Disrict, Andhra Pradesh- 534 202, Ph no. 08816 231000 :- 22796400030265,22796400032691,22796400032709,22796400035975,22796400039571,22796400040694,22796400043235,22796400043417,22796400043565,22796400043573,22796400043995,22796400044464,22796400044878,22796400044886,22796400044928,22796400045180,22796400047046,22796400047681,22796400051899.
Br. Budampadu : Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur, Andhra Pradesh - 522017 22486400052630,22486400052648,22486400047630.
Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no.0891-2709828 :- 16876400041799,16876400041807,16876400042797,16876400035098,16876400041971,16876400043134,16876400042409,16876400041260,16876400040684,16876400048083,16876400041286,16876400043613,16876400041245,16876400046764,16876400035155,16876400041567,16876400042735,16876400044165,16876400041336,16876400034737,16876400043449,16876400041930,16876400044488,16876400035676.
Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari- 533 001, Ph no. 0884-2363611 :- 16266400098025,16266500098033,16266400100250,16266400101969,16266400100318.
Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore, Andrapradesh- 524 001 :- 16686400033435,16686400039523,16686400039531,16686400034664,16686400034920,16686400034979,16686400035034,16686400035059,16686400031595,16686400034698,16686400035273,16686400035687,16686400037113,16686400037345,16686400039036,16686400035695,16686400035729,16686400035737,16686400035745.
Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163 :- 11526400061579,11526400076551,11526400090636,11526400083334,11526400061587,11526400076577,11526400074945,11526400086188,11526400080561,11526400076585,11526400074671,11526400095957,11526400091667,11526400059714,11526400088838,11526400084241,11526400098837,11526400074614,11526400092392,11526400091600,11526400099363,11526400073103,11526400092400,11526400097235,11526400099355,11526400091121,11526400092491,11526400097227,11526400084217,11526400082948,11526400092483,11526400100658,11526400095734,11526400077484,11526400079795,11526400091857,11526400090891,11526400086766,11526400079787,11526400091618,11526400086303,11526400086782,11526400080389,11526400091592,11526400088069,11526400086477,11526400080850,11526400097458,11526400088051,11526400088499,11526400094604,11526400083268,11526400098274,11526400090610,11526400095494,11526400065133,11526400098282,11526400092475,11526400052552,11526400085164,11526400099348,11526400097987,11526400091162,11526400100674,11526400090305,11526400100047,11526400091147,11526400059243,11526400090297,11526400100377,11526400091154,11526400059250,11526400092269,11526400087756,11526400060092,11526400090552,11526400090420,11526400087764,11526400062601,11526100560748,11526600002837,11526400091543,11526400074606,11526400071917,11526400091824,11526400096344,11526400091444,11526400071925,11526400094265,11526400090149,11526400091550,11526400071933,11526400094216,11526400092434,11526400092301,11526400071974,11526400092533,11526400091998,11526400077518,11526400092723,11526400094232,11526400092582,11526400091337,11526400091055,11526400082914,11526400099223,11526400087517,11526400091063,11526400088275,11526400099231,11526400091378,11526400091436,11526400085438,11526400055084,11526400098506,11526400096963,11526400099090,11526400092665,11526400097342,11526400092848,11526400087012,11526400061207,11526400092442,11526400084639,11526400086998,11526400061249,11526400093283,11526400091048,11526400087004,11526400091014,11526400080736,11526400094422,11526400076569,11526400091030,11526400092145,11526400061736,11526400059383.
Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada, Krishna, Andhra Pradesh- 520 010, Ph no.0866-24775442:- 14606400125116,14606400174205,14606400182968,14606400184865,14606400139935,14606400174213,14606400183776,14606400184923,14606400142772,14606400175319,14606400183982,14606400184956,14606400145437,14606400175475,14606400184246,14606400185136,14606400145445,14606400176168,14606400184253,14606400185185,14606400151336,14606400176176,14606400184360,14606400185284,14606400153423,14606400179824,14606400184436,14606400185656,14606400156657,14606400181085,14606400184550,14606400186001,14606400159347,14606400182919,14606400184840,14606400186456,14606400173777,14606400182950,14606400184857,14606400186720,14606400186795,14606400187132,14606400188320,14606400186910,14606400187298,14606400190532.
Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356400020055,12356400020519,12356400019909,12356400022192,12356400022846,12356400018448,12356400024776,12356400022184,12356400021756,12356400021764,12356400021558,12356400023547,12356400020485,12356400024883,12356400021616,12356400021384,12356400019057,12356400021418,12356400025187,12356400021400,12356400022317,12356400022374.
Br. Visakhapatnam / NAD : Door No. 58-1-426, S. No. 23/1D1, Shanthi Nagar, Butchirajupalem, NAD - Kotha Road, Visakhapatnam, Andhra Pradesh - 530009 :- 23976400006841.
Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur, Andrapradesh- 522 503 :- 22506400032983,22506400033668,22506400033783,22506400028312.
Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400022305,22786400022610,22786400017446,22786400022974, 22786400021299,22786400021281,22786400022040,22786400017560,22786400016018,22786400019764.
Br. Chittoor : 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor- 517 001, Ph no.0 8572-229177 :- 16736400081338,16736400086956,16736400091634,16736400094158,16736400094133.
Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur - 522 002, Ph no. 0863-2332277 :- 16716400072651,16716400072628,16716400072669,16716400073568,16716400067115,16716400072602,16716400072636,16716400072594,16716400066810,16716400071364,16716400071356,16716400071349,16716400071661,16716400067677,16716400071737,16716400073519,16716400073659,16716400072263.
Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa, Cuddapah, Andhra Pradesh-516001 :- 23246400009009,23246400009116, 23246400009165, 23246400009272, 23246400009603, 23246400009611.
Br. Kurnool: Plot No. 14, SY NO.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital, Rajeswari Nagar, Kurnool-518002, Ph: 0851-274331 :- 22986400007120,22986400008904,22986400005876,22986400008441,22986400005280,22986400008730,22986400008326,22986400008342,22986400008359,22986400008367,22986400003178,22986400005041,22986400008748.
Br. Lingayapalem : D NO: 10-52, NH-5, Beside Srinivasa Kirana Shop, Lingayapalem, Guntur, Andhra Pradesh- 522 005 Ph: 08636451414 :- 22496400029926,22496400033100,22496400033571,22496400029827,22496400030676,22496400032805.
Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16836400068531,16836400068366,16836400068572.
Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151, Ph: 086628 22080:- 22636400054115,22636400039751,22636400030131,22636400041955,22636400041930,22636400054321,22636400038795,22636400050105,22636400054081,22636400053836,22636400053844,22636400054073,22636400055625,22636400053752,22636400053745,22636400053166,22636400057282,22636400055716,22636400056797,22636400043811,22636400053893,22636400048166,22636400048125,22636400044629,22636400057670,22636400052556,22636400054479,22636400050220,22636400055302,22636400055310,22636400055328.
Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101, Ph No. 91-883-2461457 :- 13416400038801.
Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur, Andra Pradesh- 522 503 Ph: 08645 259113 :- 22866400027189.
Br. Vizianagaram : Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446400010136, 23446400004915,23446400007587, 23446400010979,23446400007629, 23446400014971,23446400009245.
Br. Srikakulam: D.No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh- 532001 Ph: 7012045140 :- 23436400012000,23436400014535,23436400011887,23436400013339,23436400011572,23436400017652,23436400011804,23436400013545,23436400012786,23436400017645,23436400012653,23436400003330,23436400014667,23436400018049,23436400013495,23436400003348,23436400013131,23436400010657,23436400013321,23436400007034,23436400009238.
Br. Ongole: Sukhadhamam, D.NO. 5-35/1, Opp. Power Office, Kurnool Road, Ongole, Prakasam, Andhra Pradesh-523 002:- 13516400037172,13516400033155,13516400035978,13516400030284,13516400030276.
Br. Koppuravuru : No. 6/90, Near Anjaneya Swamy Temple, Pedekakani Mandal, Koppuravuru, Guntur-522 508 Ph: 08632292100:- 22856400062831,22856400062427,22856400062443,22856400062435,22856400065552,22856400065578,22856400069216,22856400062534,22856400062989,22856400062948,22856400063292,22856400063300.

Bangalore 26-02-2024 Vice President & Zonal Head

కలెక్టరేట్ వద్ద ధర్నాలో నినదిస్తున్న కూలీలు

ఉపాధి పనులు కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ వద్ద ఉపాధి కార్మికులు, మహిళలు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ పనులు చేసుకునే కార్మికులకు, రోజువారి పనికి వెళ్తేనే పూటగడుస్తుందని తెలిపారు. సొంత గ్రామంలోనే ఉపాధి దొరికే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేదలకు ఉపాధి కరువైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఏలూరు చుట్టుపక్కల ఉన్న ఏడు గ్రామ పంచాయతీలను ఏలూరు నగరంలో విలీనం చేయడంతో ఉపాధి హామీ పనులు లేకుండాపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోణంగి, కొమడవోలు, చొదిమెళ్ల, శనివారపుపేట, సత్రంపాడు, తంగెళ్లమూడి, వెంకటాపురం గ్రామ పంచాయతీలలో సుమారు ఆరు వేల కుటుంబాలకు జాబ్‌కార్డులు ఉన్నాయని తెలిపారు. వారికి ఎటువంటి ఉపాధీ లేకపోవడంతో నగరాలకు, పట్టణాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పనుల కోసం వివిధ ప్రాంతాలకు ఆటోల్లో, లారీల్లోనూ ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురై కొంతమంది ప్రాణాలు కోల్పోయారని, మరి కొంతమంది వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు కావాలని రెండేళ్ల నుంచి అడుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్, డ్వామా అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులు కల్పించాలని, పేదలకు, దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు పట్టణ ప్రాంత పేదలకూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి దుర్గ, బి ప్రేమ కుమారి, బి నిర్మల, వనరాజ్యం, పి వజ్రం, లక్ష్మణుడు, బి పాప పాల్గొన్నారు.

సుప్రీంకోర్టుకు పొట్లూరి వరప్రసాద్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బొగ్గు కుంభకోణం కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను పొట్లూరి వరప్రసాద్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బొగ్గు కుంభకోణం మనీలాండరింగ్ కేసులో పొట్లూరి వరప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతినిస్తూ... ఈ ఏడాది జనవరి 30న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తుది ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆ ఉత్తర్వులను ఆయన నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేయకుండా... నేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. 2017లో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకే బొగ్గు కుంభకోణంపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారని పొట్లూరి తరపున న్యాయవాదులు తెలిపారు. 2017లో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తూ.. ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు ఎలా వర్తిస్తాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో తదుపరి వాదనలకు ముందు... హైకోర్టుకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టుకు వచ్చే వ్యవహారంపై తాము ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో ఇడి అభిప్రాయం తీసుకున్న తరువాతే నిర్ణయం తీసుకుంటామంది. 2017లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రత్యేక కోర్టు ఆదేశాలను నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చో లేదో కౌంటర్ దాఖలు చేయాలని ఇడిని న్యాయస్థానం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ రెండు వారాల తరువాత చేపడతామని ధర్మాసనం పేర్కొంది.

యుద్ధాలతో ఆర్థిక వ్యవస్థలకు దెబ్బ

- ప్రపంచ దేశాలకు కొత్త సవాళ్లు
- అమెరికాపైనా ఒత్తిడి
- నూతన సంస్కరణలు చేపట్టాలి
- యుఎఇ సమావేశంలో డబ్ల్యుటిఒ డైరెక్టర్ జనరల్

అబూదాబి : యుద్ధాలు, అనిశ్చితి, అస్థిరతలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) డైరెక్టర్ జనరల్ గోజి ఒకాంజో ఇవేలా అన్నారు. యునైటెడ్ అరబ్ ఎమరేట్స్ (యుఎఇ)లో డబ్ల్యుటిఒ నిర్వహిస్తున్న ద్వై వార్షిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ప్రపంచ జనాభాలో దాదాపు సగం మందికి కొత్త సవాళ్లను తీసుకురాగలవన్నారు. ప్రస్తుతం అమెరికా సహా ఇతర దేశాలు ఒత్తిడీలను ఎదుర్కొంటున్నాయన్నారు. ఆహారం, ఇంధనం, ఇతర నిత్యావసరాల అధిక ధరలు ప్రజల జేబునకు చిల్లులు పెడుతున్నాయని.. ఇవి భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. "పతిచోటా ప్రజలు భవిష్యత్తు గురించి ఆతృతగా ఉన్నారు. ఇది ఈ సంవత్సరం బ్యాలెట్ బాక్స్ వద్ద తేలనుంది." అని పేర్కొన్నారు. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా భారత్‌లోనూ సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలోనే గోజి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో సబ్సిడీల రద్దుపైన కూడా చర్చించారు. సినిమాలు, వీడియోగేమ్స్ తదితర డిజిటల్ మీడియాపైనా అధిక పన్నులను వేయకూడదని సూచించింది. పలు వ్యవసాయ రంగ సమస్యలపైనా చర్చించారని సమాచారం. కాగా.. ఇజ్రాయిల్, గాజా యుద్ధంపై గోజి ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. కానీ.. ఎర్ర సముద్రంలో నెలకొన్న ఆందోళనల వల్ల ద్రవ్యోల్బణం ఒత్తిడిలు నెలకొనవచ్చన్నారు. కరోనా నుంచి బయటపడుతున్న వేళ 2022 మధ్య నాటికి ప్రపంచం చాలా కఠిన ఇబ్బందులను ఎదుర్కొంటుందని భావించామని.. కానీ ఉక్రెయిన్ యుద్ధంతో మరింత కఠిన సమయంలో ఉన్నామని పేర్కొన్నారు.

సంపాదకీయం

శుభ సూచికలు

అతి త్వరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనగా 'ఇండియా' బ్లాక్‌లోని భాగస్వామ్య పక్షాల మధ్య వివిధ రాష్ట్రాల్లో అవగాహనలు, సీట్ల సర్దుబాట్లు కొలిక్కి వస్తుండటం రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణోద్యమానికి మంచి సూచిక. కాగా వరుసగా మూడవ తడవ అధికారం చేపడతామని బీరాలు పలుకుతున్న బిజెపికి 'ఇండియా'లో ఐక్యత గంగవెర్రులెత్తిస్తోంది. ఈ మారు బిజెపికి సొంతంగా 370 లోక్‌సభ సీట్లు, ఎన్‌డిఏకి 400 సీట్లూ అని మోడీ,షా ద్వయం లంకించుకున్న ప్రచారం ఆడంబరానికేనని, వాస్తవ పరిస్థితులు ఏకోశాన ఆ రకంగా లేవని శరవేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రజాకంటకంగా పాలిస్తున్న బిజెపి గెలుపు ఈసారి అంత సులువు కాదని గ్రహించినందునే ఎన్‌డిఏలోకి పాత మిత్రులకు వల, ఇ.డి, సిబిఐ ప్రయోగం వంటి వాటికి బిజెపి తంటాలు పడుతోంది. దీనిని బట్టే ఆ పార్టీకి వాస్తవ చిత్రం బోధ పడిందని తెలుస్తుంది. 'ఇండియా' నుంచి బీహార్‌లో నితీష్ పార్టీ జెడియు, ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌ఎల్‌డి నిష్క్రమించడంతో ఇక 'ఇండియా' పని అయిపోయిందన్న బిజెపి ఆనందం ఆవిరి కావడానికి ఎంతోకాలం పట్టలేదు. పలు రాష్ట్రాల్లో 'ఇండియా' పార్టీల మధ్య సీట్ల పంపిణీకి కుదిరిన అవగాహనలతో బ్లాక్ బలోపేతం కావడం బిజెపిని బెంబేలెత్తిస్తుండగా, పైకి మాత్రం ఆ పార్టీ మేకపోతు గాంభీర్యానికి పోతోంది.

అతిపెద్ద రాష్ట్రం యు.పి.లో ఎస్‌పి, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదరడం కీలక రాజకీయ పరిణామం. అక్కడి 80 సీట్లలో ఎస్‌పి 63, కాంగ్రెస్ 17 పోటీ చేసేందుకు నిర్ణయానికొచ్చాయి. ఇది బిజెపిని కలవర పెట్టే విషయం. ఎందుకంటే, గత ఎన్నికల్లో బిజెపికి యు.పి.లో 64 స్థానాలొచ్చాయి. ఎస్‌పి, కాంగ్రెస్ పొత్తు బిజెపి సీట్లకు భారీ గండి కొడుతుంది. కాంగ్రెస్, ఆప్ మధ్య అవగాహన కుదరదని బిజెపి ఆశ పెట్టుకోగా, ఢిల్లీ సహా ఐదు రాష్ట్రాల్లో సర్దుబాట్లు కుదిరాయి. పంజాబ్‌లో మాత్రం వ్యూహాత్మకంగానే విడివిడిగా పోటీ చేస్తున్నాయని చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఢిల్లీలో ఏడుకు ఏడు, గుజరాత్‌లో 26కి 26, హర్యానాలో పదికి పది సీట్లు బిజెపికి రాగా పొత్తులతో ఈ 43 చోట్లా ఆ పార్టీకి ఎదురుగాలి వీస్తోంది. బీహార్‌లో నితీష్ యుటర్న్ తీసుకున్నాక కూడా, గత ఎన్నికలనాటి మహా కూటమి అలాగే కొనసాగుతోంది. ఆర్‌జెడి, కాంగ్రెస్, వామపక్షాలు అవగాహనతో పోటీ చేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా ఎస్‌పికి కాంగ్రెస్ ఒక సీటు కేటాయించింది. మహారాష్ట్రలో పవార్ పార్టీ, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన, కాంగ్రెస్ మధ్య మెజార్టీ స్థానాల్లో అవగాహన కుదిరింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేయడం ద్వారా అక్కడి ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలన్న బిజెపి కుట్రలు పారలేదు. కేరళలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ మధ్యనే వార్. బిజెపి నామమాత్రం. తమిళనాడులో అన్నాడిఎంకె బిజెపిని వీడింది. అక్కడా బిజెపికి పెగిలేదేమీ లేదు. ఈ పరిణామాలన్నీ బిజెపికి గట్టి ఎదురుదెబ్బలు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన, ఈ రాష్ట్రానికి అన్ని విధాలా అన్యాయం చేసిన బిజెపికి వంత పాడుతుండగా, వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకుంటోంది. బిజెపి, దానికి మద్దతిచ్చే పార్టీల ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్, వామపక్షాలు చర్చించాయి. పరస్పర పోటీ నివారణకు అవగాహనతో కలిసి పని చేయాలని స్థూలంగా అభిప్రాయపడ్డాయి. దాంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి, సైద్ధాంతిక, రాష్ట్ర ప్రయోజనాల ప్రాతిపదికన చర్చ ఆవిష్కృతమైంది. ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకోదలిచిన టిడిపి, జనసేనలు, ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి బిజెపి తలపెట్టిన ద్రోహంపైనా, రాష్ట్రాల హక్కుల హననంపైనా సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంతకాలం బిజెపితో నెరపిన బంధంపై వైసిపి సైతం ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సిన అనివార్యత నెలకొంది. రాజ్యాంగాన్ని, లౌకిక, ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థ పరిరక్షణకు, మత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

మహనీయుల మాట

నేను స్వేచ్ఛ, సమానత్వం,
సోదరభావాన్ని
ప్రచారం చేసే మతాన్ని నమ్ముతాను.

- చంద్రశేఖర్ ఆజాద్

జననం : 23.7.1906
మరణం: 27.2.1931

ఎన్నికల బాండ్లు - మోడీ అవినీతి, వంచన

విశ్లేషణ

నీలోత్పల్ బసు

ప్రధానమంత్రిగారి నాటక లీలలను నిరంతరం చూసే భాగ్యం మనకే దక్కింది. పూర్తిగా స్వచ్ఛమైన, అవినీతి ఇసుమంతైనా లేని పరిపాలనకు ట్రేడ్ మార్క్ కలిగిన ప్రభుత్వం ఏదన్నా ఉందంటే అది తమ ప్రభుత్వమేనని ఆయన గట్టిగా నొక్కి చెప్పాడు! తన ప్రభుత్వం ఒక చౌకీదారుగా, ఒక కాపలా కుక్క మాదిరిగా వ్యవహరించి ప్రజల ప్రయోజనాలకు కాపాడుతుందని పలుమార్లు ప్రకటించాడు. ఇక అతని అనుచరులు తమ నాయకుడి యెడల ఉన్న భక్తి ప్రపత్తులు అందరికీ తెలిసేలా, ప్రతిపక్షాల పుట్టుకలోనే అవినీతి ఉందంటూ ఎదురుదాడి సైతం చేశారు.

ఐతే, ఈ హడావుడి అంతా వొట్టిదేనని, అందులో సరుకేమీ లేదని ముందే తేలిపోయింది. ప్రతీ భారతీయుడి ఖాతా లోనూ రు.15 లక్షలు జమ చేస్తామన్న హామీ-మోడీ తర్వాత స్థానంలో ఉన్న అమిత్ షా మాటల్లో చెప్పాలంటే-ఒక జుమ్లా అయిపోయింది (జుమ్లా అంటే పేలని జోకు, చెత్త హాస్యం). తమది పారదర్శకతకు బ్రాండ్ నేమ్ అని మోడీ చెప్పుకుంటాడు. రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు ఉదంతం, దాని బండారాన్ని కప్పిపుచ్చడంలో కాగ్ నిర్వహించిన పాత్ర, "పి.ఎం కేర్" నిధి పేరుతో ప్రధానమంత్రి సహాయ నిధి స్వరూపాన్ని మార్చి, పారదర్శకత గాని, జవాబుదారీతనం గాని లేకుండా దానిని నిర్వహించడం చూస్తే మోడీ ప్రభుత్వం డొల్లతనం బైటపడుతుంది.

మోడీ ప్రభుత్వం తీరుతెన్నులను స్పష్టంగా తెలిపే మరొక వ్యవహారం ఎన్నికల బాండ్లు. "చట్టబద్ధమైన" బ్యాంకింగ్ లావాదేవీగా ఎలొక్టరల్ బాండ్లను ప్రవేశపెట్టడం ద్వారా తాము మరింత పారదర్శకతను ప్రవేశపెడుతున్నామని, కార్పొరేట్ల విరాళాలను అందరికీ తెలిసేలా చేయనున్నామని, దాని వలన ఎన్నికల్లో నల్లడబ్బు ప్రవహించడం నిలిచిపోతుందని చాలా గొప్ప కబుర్లు చెప్పారు. అంతవరకూ ఎవరు ఎవరికి ఎంత విరాళం ఇస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని, ఇకముందు ఆ విధంగా ఉండబోదని ప్రకటించారు. కాని, సుప్రీం కోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు ఈ ప్రభుత్వం అసలు ఉద్దేశ్యాలను బైటపెట్టింది. "రాజుగారు-దేవతా వస్త్రాలు" కథలోని రాజు మాదిరిగా ఈ ప్రభుత్వం బండారం ఇప్పుడు నగ్నంగా బైట పడింది.

తీర్పు సారాంశం

సుప్రీం కోర్టు తీర్పు ఎలక్టొరల్ బాండ్ల స్కీమును సంపూర్ణంగా కొట్టివేసింది. ఆ స్కీమును, దానితోబాటు ఆదాయపన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి, రిజర్వు బ్యాంక్ చట్టానికి చేసిన సవరణలను సైతం చెల్లనివిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. ఈ మొత్తం ఎన్నికల బాండ్లకు సంబంధించిన వ్యవహారమంతా రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసేలా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఉంది. ఈ దేశంలో కార్పొరేట్లు ఏ యే రాజకీయ పార్టీలకు నిధులు అందిస్తున్నాయో తెలుసుకునే ప్రాథమిక సమాచార హక్కు దేశ పౌరులందరికీ ఉందన్న మౌలిక ప్రాతిపదిక మీద ఈ తీర్పు ఆధారపడింది.

అసోసియేషన్ ఆఫ్ డెమాక్రటిక్ రైట్స్ (ఎడిఆర్) అనే హక్కుల సంస్థ, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) ఈ ఎన్నికల బాండ్ల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ కేసు దాఖలు చేశాయి. ప్రతివాదిగా కేంద్ర ప్రభుత్వం వాదించింది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి, వారి వారి రాజకీయ పార్టీల గురించి పూర్తి సమాచారం తెలుసుకునే హక్కు ఓటర్లకు ఉందని, అటువంటి పూర్తి సమాచారం ప్రాతిపదికనే వారి ఓటు హక్కు పూర్తిగా సద్వినియోగం అవుతుందని కేసు దాఖలు చేసినవారు వాదిస్తే, విరాళాలిచ్చే కార్పొరేట్ దాతల వివరాలను గోప్యంగా ఉంచుకునే హక్కు వారికి ఉందని ప్రభుత్వం తరపున వాదించారు. ఐదుగురు న్యాయమూర్తులతో ఏర్పడిన ధర్మాసనం ఈ కేసులో ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. వారిలో నలుగురి తరపున ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీర్పు ఉత్తర్వులు రాయగా ఇంకొక న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా వేరే తీర్పు ఉత్తర్వులు రాశారు. ఐతే నిర్ధారణ విషయంలో తక్కిన నలుగురితోనూ ఆయన ఏకీభవించారు. అందరూ ఎన్నికల బాండ్లకు ఏ మాత్రమూ రాజ్యాంగబద్ధత లేదని నిర్ధారించారు. తమ వివరణలో న్యాయమూర్తులు ఇందుకు సంబంధించి చట్టాలకు చేసిన సవరణలు రాజ్యాంగంలోని 19 (1) (ఎ) అధికరణం కల్పించిన సమాచార హక్కుకు భంగకరంగా ఉన్నాయని తెలిపారు. స్వేచ్ఛగా, న్యాయంగా జరగవలసిన ఎన్నికలను ఈ సవరణలు దెబ్బ తీస్తాయని అన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా ఎవరెవరు విరాళాలు ఇచ్చినదీ వెల్లడించాల్సిందేనన్నారు. తమ విరాళాలకు ప్రతిఫలాన్ని పొందడానికే రాజకీయ పార్టీలకు కార్పొరేట్లు విరాళాలు ఇస్తాయి గనుక ఆ సమాచారం ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండాలని అన్నారు. ఒకానొక కంపెనీ నష్టాల్లో నడుస్తున్నప్పటికీ ఆ కంపెనీ ఇచ్చే విరాళాలకు పరిమితులు లేకుండా చేస్తూ కంపెనీల చట్టానికి చేసిన సవరణ ఏకపక్షంగాను, రాజ్యాంగ విరుద్ధంగాను ఉన్నదని న్యామూర్తులు తమ తీర్పులో తెలిపారు. భారతీయ కంపెనీల విదేశీ అనుబంధ సంస్థల నుండి ఎన్నికల విరాళాలను అనుమతించడం వలన సర్వసత్తాకమైన మన వ్యవస్థలో ఎన్నికల ప్రజాస్వామ్యానికి, దేశ స్వావలంబనకు హాని జరుగుతుందని, భారతీయ పౌరులు చట్టబద్ధంగా తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే హక్కును ఇది దెబ్బ తీస్తుందని వారు తీర్పులో తెలిపారు.



> **మా పార్టీ తరఫున ఎన్నికల బాండ్లను పొందడం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎటువంటి ఖాతాను తెరవకుండా, కార్పొరేట్ల విరాళాలను తిరస్కరించడం ద్వారా ఈ విషయంలో మా నిబద్ధతను ముందు నుంచీ నిలబెట్టుకుంటూనే వున్నాం. ఈ కేసు విచారణ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి సైతం ఈ విషయాన్ని గుర్తించారు.**

మొత్తం 232 పేజీల తీర్పులో నలుగురు న్యాయమూర్తుల తరపున ప్రధాన న్యాయమూర్తి వెలువరించిన తీర్పు 158 పేజీలు ఉండగా, జస్టిస్ ఖన్నా 75 పేజీల తీర్పులో తక్కినవారితో ఏకీభవించారు. "చట్టసభలకు, అధికార యంత్రాంగానికి ఉన్న అధికారాల రీత్యా, ప్రాధాన్యత రీత్యా" ఈ మాదిరి కేసుల విషయంలో న్యాయస్థానాలు తగు విధంగా లోతుగా ఆలోచించి నిగ్రహంతో వ్యవహరించాలంటూ ఈ కేసులో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోకుండా ఉండేలా ఒత్తిడి చేయడానికి ప్రభుత్వం చాలా ప్రయత్నించింది. కాని సుప్రీం కోర్టు ఆ ప్రయత్నాలను తిప్పికొట్టింది. "మన దేశ న్యాయ సూత్రాల అసలైన స్వభావం ప్రకారం" చూసినా ఈ ఎన్నికల బాండ్ల స్కీము ఆర్థిక విధానం కిందకు రాదని స్పష్టం చేసింది. రిజర్వు బ్యాంకు చట్టంలోని 31వ సెక్షన్ కు సవరణ చేయడం అనేది ఆర్థిక పరమైన అంశం కావొచ్చు కాని ఈ స్కీములో అది ప్రధానం కాదని, దాతల పేర్లను గోప్యంగా ఉంచడం, కార్పొరేట్ల విరాళాలపై పరిమితులు లేకపోవడం-ఈ రెండూ అసలు కీలకమైనవి అని, అవి ఎన్నికల ప్రక్రియకు సంబంధించినవి అని అభిప్రాయపడింది. ఆ కారణంగా ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానానికి జోక్యం చేసుకునే హక్కు ఉందని స్పష్టం చేసింది.

ఎన్నికల బాండ్ల లావాదేవీల సమాచారాన్ని వెల్లడించవలసిన అవసరం లేదంటూ ఫైనాన్సు చట్టానికి సవరణలు చేసింది మోడీ ప్రభుత్వం. తమకు ఎన్నికల బాండ్ల ద్వారా అందిన విరాళాల వివరాలను రాజకీయ పార్టీలు బహిరంగ పరచనవసరం లేదంటూ ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేసింది. రాజకీయ పార్టీలు ఆ విరాళాల వివరాల రికార్డును నిర్వహించవలసిన అవసరం లేదంటూ మినహాయింపు కల్పించే విధంగా ఆదాయ పన్ను చట్టాన్ని సవరించింది. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల ద్వారా చెల్లించిన విరాళాల వివరాలను గాని, తాము ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా వ్యవహరిస్తున్నామన్న వివరాలను గాని కంపెనీలు వెల్లడి చేయనవసరం లేకుండా కంపెనీల చట్టాన్ని సవరించింది.

అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు చరిత్రాత్మకమైనది. భారతదేశంలో రాజకీయంగా పెద్ద స్థాయిలో అసమానతలు నెలకొన్నాయని ఆ తీర్పు గుర్తించింది. ఈ అసమానతలను పెంచి పోషించడంలో డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తున్నదని పేర్కొంది. దాని పర్యవసానంగా భారీగా విరాళాలు ఇవ్వగలిగిన కొద్దిమంది వ్యక్తులు రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేయగలుగుతున్నారని భావించింది. "ఎప్పుడైతే ఆర్థిక అసమానతలు పెరుగుతాయో, డబ్బుకు, రాజకీయాలకు సంబంధం ఎప్పుడైతే బలపడుతుందో అప్పుడు వివిధ తరగతుల ప్రజలు రాజకీయల్లో పోషించే పాత్ర వేరువేరుగా ఉంటుందని" తీర్పు ప్రకటించింది. భారీగా విరాళాలివ్వగల కార్పొరేట్ దాతలకు రాజకీయాల్లో పెద్ద పీట వేసి ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేసే అవకాశం వారికి ఈ స్కీము కల్పిస్తుందని తీర్పులో న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ కారణాల చేత, "విధానాల రూపకల్పనకు, ఆర్థిక విరాళాలకు మధ్య పరస్పర సంబంధం" ఉన్నదీ లేనిదీ అంచనాకు రావడానికి వీలుగా ఓటరుకు పూర్తి సమాచారం ఉండాలని తెలిపారు. పూర్తి గోప్యత ఉండాల్సిందేనన్న వాదనను న్యాయమూర్తులు తిరస్కరించారు. ఎన్నికల బాండ్ల ద్వారా పొందిన విరాళాలలో అత్యధిక భాగం రూ. ఒక కోటి, అంతకు పైబడిన మొత్తాల రూపంలోనే ఉన్నాయని, విరాళాలు పొందిన రాజకీయ పార్టీలలో అత్యధిక భాగం కేంద్రం లోనో, రాష్ట్రాలలోనో అధికారంలో ఉన్న పార్టీలేనని జస్టిస్ ఖన్నా తన తీర్పులో వివరంగా తెలిపారు.

> **ఎన్నికల బాండ్ల ద్వారా పొందిన విరాళాలలో అత్యధిక భాగం రూ. రూ. ఒక కోటి, అంతకు పైబడిన మొత్తాల రూపంలోనే ఉన్నాయని, విరాళాలు పొందిన రాజకీయ పార్టీలలో అత్యధిక భాగం కేంద్రంలోనో, రాష్ట్రాలలోనో అధికారంలో ఉన్న పార్టీలేనని జస్టిస్ ఖన్నా తన తీర్పులో వివరంగా తెలిపారు.**

అవినీతి, మోసం తో నిండిన దుర్మార్గ చర్య

పెద్ద నోట్ల రద్దుతో దేశంలోని నల్లధనాన్ని బైటకు రప్పిస్తానని మోడీ చేసిన ప్రకటన, ఆ నోట్ల రద్దు ఎంత మోసపూరితమో, ఎలక్టొరల్ బాండ్ల స్కీము విషయంలో ప్రభుత్వం చేసిన ప్రకటన, దాని వెనుక ఉద్దేశ్యాలు అంతే మోసపూరితమైవి. ఈ సంగతి ఇప్పుడు తేటతెల్లమైంది. నగదు ఉపయోగం మీద సాగించిన యుద్ధం చివరికి అంతులేని కార్పొరేట్ నల్ల ధనానికి చట్టబద్ధత కల్పించింది. అదే మాదిరిగా ఎలక్టొరల్ బాండ్ల స్కీము దొడ్డిదారిన అవధులు లేని కార్పొరేట్ విరాళాలకు చట్టబద్ధత కల్పించింది. ఎలక్టొరల్ బాండ్లను కొనుగోలు చేసే కార్పొరేట్లకు ఆ సొమ్ము ఏ విధంగా వచ్చినదీ వెల్లడి చేయాలన్న నిబంధన ఏదీ లేదు. అంటే "నల్ల ధనానికి దొడ్డితోవన చట్టబద్ధత కల్పించడానికి ఎలక్టొరల్ బాండ్ల స్కీము ఉపయోగపడుతుంది, పైగా అందుకు బ్యాంకింగ్ రంగం తోడ్పడుతుంది" అని తీర్పులో పేర్కొన్నారు.

ఎన్నికల బాండ్లను బ్యాంకులు విక్రయించే విధానం కూడా అర్థం లేనిది. ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందే విరాళాలను ఆ పార్టీలు ఏ విధంగా ఖర్చు చేయాలో నియంత్రించే విధానం ఏదీ లేదు. అంటే, ఇది కేవలం ఎన్నికల ప్రక్రియ లో భాగంగా మాత్రమే లేదు. దానిని దాటి ముందుకు పోయింది. ఆ సొమ్మును ఆ రాజకీయ పార్టీలు ఏ విధంగానైనా ఖర్చు చేయవచ్చు. ఎన్నికలలో మొత్తం పోటీ చేసిన అభ్యర్థులందరికీ కలిపి ఎంత ఎన్నికల ఖర్చు పరిమితిని ఎన్నికల కమిషన్ నిర్దేశించిందో, ఆ మొత్తాన్ని మించి అదనంగా ఎలక్టొరల్ బాండ్ల ద్వారా పార్టీలకు విరాళాలు ముట్టాయి. ఈ లెక్కలన్నింటినీ సుప్రీం కోర్టు పరిశీలించింది. ఎలక్టొరల్ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్లు ఇచ్చిన ఎన్నికల విరాళాలతో పోల్చితే ఈ స్కీమును తెచ్చాక వాళ్ళు ఇచ్చిన విరాళాలు అమాంతం పెరిగిపోయాయి. దీనిని బట్టి ఈ స్కీము కార్పొరేట్లు, రాజకీయ పార్టీలు "ఇచ్చి పుచ్చుకునే'ందుకు" రూపొందిందని సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్య ఎంత సహేతుకమో తేలింది.

సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు కార్పొరేట్లకు, పాలకపార్టీలకు మధ్య ఒక అపవిత్ర కలయిక కొనసాగుతోందన్న సత్యాన్ని నిర్ధారించింది. ఈ స్కీము అందుకోసమే రూపొందిందని కోర్టు భావించింది. బిజెపి ఇప్పుడు తన మోసాన్ని కప్పిపుచ్చుకోడానికి నానా పాట్లూ పడుతోంది. ఈ మోసపూరితమైన స్కీము వలన తామొక్కరే కాకుండా ప్రయోజనాలు పొందిన రాజకీయ పార్టీలు ఇంకా కూడా ఉన్నాయి. ఐనప్పటికీ, దీనిని ముందుకు తెచ్చిన పార్టీగా బిజెపిదే ప్రధాన పాపం ఔతుంది. ఈ స్కీము ను ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా కబ్జా చేసిందీ, ఎవరెవరికి ఆర్థిక లబ్ధి కలిగించడం కోసం ఆ విధంగా బిజెపి వ్యవహరించిందీ ఈ దేశం విస్మరించడానికి వీలు లేదు. తన ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం అయినప్పటికీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అందుకున్న విరాళాలలో 95 శాతం కేవలం ఎలక్టొరల్ బాండ్ల ద్వారా వచ్చినవేనన్న వాస్తవం చాలా ప్రశ్నలను రేపుతోంది.

పోటీలో ఉండేవారికందరికీ ఒకేలా నిబంధనలు

ఎన్నికల బరిలో ఉండేవారందరికీ ఒకే విధమైన నియమాలు వర్తించేలా చేయడానికి, ఎన్నికల ప్రక్రియకు ఎలక్టొరల్ బాండ్ల స్కీము ద్వారా కలిగిన విఘాతాన్ని నిలవరించి సరి చేయడానికి వీలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు నిర్దిష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. ఐతే ఈ మార్గదర్శకాలు ఈ స్కీమును ప్రారంభించినప్పటినుంచీ వర్తించవు. ఎలక్టొరల్ బాండ్లు రాజ్యాంగవిరుద్ధం అని సుప్రీం కోర్టు ప్రకటించినప్పటికీ, ఈ తీర్పును వెలువరించడంలో జరిగిన విపరీతమైన జాప్యం ఫలితంగా వివిధ రాజకీయ పార్టీల మధ్య ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. అదే విధంగా రాజ్యాంగ విరుద్ధంగా స్వీకరించిన ఆ విరాళాలను రాజకీయ పార్టీలు తమవద్ద భద్రపరుచుకోవచ్చునా అన్న ప్రశ్న ఇంకా ఉంది.

సిపిఐ(ఎం) ఈ తీర్పును స్వాగతించింది. ఈ ఎలక్టొరల్ బాండ్లను చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించాలంటూ మొదటినుంచీ మా పార్టీ వివిధ చట్టాలకు పార్లమెంటులో సవరణలు ప్రతిపాదించిన దశ నుండీ పోరుతూనే వుంది. అన్ని వేదికలలోనూ పోరాడిన తర్వాత చివరికి సుప్రీంకోర్టు గుమ్మం తొక్కింది. మా పార్టీ తరపున ఎన్నికల బాండ్లను పొందడం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎటువంటి ఖాతాను తెరవకుండా, కార్పొరేట్ల విరాళాలను తిరస్కరించడం ద్వారా ఈ విషయంలో మా నిబద్ధతను ముందు నుంచీ నిలబెట్టుకుంటూనే వున్నాం. ఈ కేసు విచారణ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి సైతం ఈ విషయాన్ని గుర్తించారు.

సమూలమైన ఎన్నికల సంస్కరణల కోసం పోరాడుతున్న మా పార్టీకి ఈ తీర్పు అదనపు శక్తినిచ్చిందని భావిస్తున్నాం. ఈ పోరాటంలో మాతో పాటు కృషి చేసే ఇతర రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు సాగుతాం. ఎన్నికల నిధుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండేలా చేయగలిగితే అది ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్య స్వభావాన్ని పరిరక్షించడంలో ప్రధానం ఔతుంది. కార్పొరేట్లకు, రాజకీయాలకు నడుమ నెలకొన్న అపవిత్ర కలయికను బద్దలు చేయడం ఇప్పుడు చాలా ముఖ్యమైన కర్తవ్యం.

(స్వేచ్ఛానుసరణ)

యుద్ధం ఆగితేనే ఉక్రెయిన్‌లో శాంతి

కత్తిరింపులు

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం శనివారంతో మూడవ సంవత్సరంలోకి ప్రవేశించింది. ఈ యుద్ధం సమీప భవిష్యత్తులో ఆగిపోతుందన్న ఆశ పెట్టుకోలేమని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులకు భారీ నష్టం వాటిల్లిందని ఇరు వర్గాలు చెబుతున్నాయి. తనకు జరిగిన నష్టాన్ని, తన దేశంలో చోటుచేసుకున్న విధ్వంసాన్ని ఎవరూ వెల్లడించరు. ఇప్పటికే 2,00,000 మంది మరణించారని, వీరిలో చాలా మంది రష్యన్ సైనికులు ఉన్నారని పాశ్చాత్య వర్గాలు చెబుతున్నాయి. గత రెండేళ్లలో 14 లక్షలకు పైగా ఉక్రేనియన్లు శరణార్థులుగా మారారని ఐ.రా.స అంచనా వేసింది. జనాభాలో దాదాపు మూడింట ఒక వంతు (65 లక్షల మంది) ఉక్రేనియన్లు ఇప్పటికే 11 తూర్పు యూరోపియన్ దేశాలలో శరణార్థులుగా బతుకీడ్చుతున్నారు. ఉక్రెయిన్‌లోని మరిన్ని ప్రాంతాలు రష్యా ఆధీనంలో ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఉక్రేనియన్ దళాలు గత వారం తూర్పు పట్టణం అవ్దివ్‌కా నుండి ఉపసంహరించుకోవలసి వచ్చింది. గత మే నెలలో బఖ్‌ముత్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత రష్యా ఇదే అతి పెద్ద విజయంగా భావిస్తోంది.

> **పశ్చిమ దేశాలు ఈ ప్రాంతంలో ఆధిపత్య భ్రమలను విడనాడి రష్యాను ఆందోళనకు గురిచేస్తున్న అంశాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటేనే శాంతి లభిస్తుంది. యుద్ధ పిపాసి అమెరికా, దాని మిత్రదేశాలు అందుకు ప్రధాన అడ్డంకిగా వున్నాయి. మితవాద జాత్యహంకార ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్‌స్కీ వారి ఆయుధంగా వున్నాడు.**

ఉక్రెయిన్‌లో 2022 ఫిబ్రవరి 24న రష్యా ఉక్రెయిన్‌లో సైనిక చర్య చేపట్టింది. పశ్చిమ దేశాలు, అమెరికా నేతృత్వంలోని సైనిక కూటమి 'నాటో' ఉక్రెయిన్‌కు ఆయుధాలు, డబ్బు ఇచ్చి రష్యాకు వ్యతిరేకంగా ఎగదోయడంతో అది యుద్ధంగా మారింది. మొదటి నుండి, పాశ్చాత్య దేశాలు, వాటి నియంత్రణలో ఉన్న అంతర్జాతీయ మీడియా రష్యాను దురాక్రమణదారుగా చిత్రీకరించడానికి, ఒంటరిని చేయడానికి ప్రయత్నించాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో జరిగిన అతి పెద్ద యుద్ధానికి రష్యాను బాధ్యురాలిని చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. గత ఫిబ్రవరిలో మ్యూనిచ్‌లో జరిగిన భద్రతా సదస్సులో రష్యాకు వ్యతిరేకంగా జరిగే చర్యలకు ప్రపంచ మద్దతు లభించదని వారు విశ్వసించారు. రష్యాపై ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని అమెరికా, యూరోపియన్ యూనియన్ నిర్ణయించాయి. యుద్ధంలో తటస్థంగా ఉన్న చైనాపైనా, యూరోపియన్ యూనియన్ ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించింది. మిలిటరీ టెక్నాలజీని రష్యాకు బదిలీ చేశారన్న ఆరోపణలపై మూడు చైనా కంపెనీలపై ఎగుమతి నిషేధం విధించాలని యూరోపియన్ యూనియన్ తాజాగా నిర్ణయించింది. మరోవైపు, యునైటెడ్ స్టేట్స్, ఇతరులు ఉక్రెయిన్‌కు వేల బిలియన్ డాలర్ల ఆయుధ సాయం అందిస్తున్నాయి.

యుద్ధం ప్రారంభమై రెండేళ్లుగడిచాయి. జానికి ఉక్రెయిన్-రష్యా వివాదం దశాబ్ద కాలంగా కొనసాగుతోంది. ఉక్రెయిన్‌కు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు విక్టర్ యనుకోవిచ్ పాశ్చాత్య మద్దతుతో జరిగిన తిరుగుబాటులో పదవీచ్యుతుడైనప్పుడు రష్యా-ఉక్రెయిన్ సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో రిఫరెండం నిర్వహించి క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యా తన ఆధీనంలోకి తీసుకుంది. తదనంతరం, రష్యా - ఉక్రెయిన్ దేశాలు జర్మనీ-ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో మిన్స్క్‌లో చర్చలు జరిపి రెండు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అయితే ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను కూడా ఉల్లంఘించింది. క్రిమియాతో సహా కోల్పోయిన భూభాగాలను తిరిగి పొందేందుకు సైనిక శక్తిని పెంపొందించడానికి ఉక్రెయిన్‌కు సమయం ఇవ్వడానికి ఈ ఒప్పందాలు ఉద్దేశించినట్లు మధ్యవర్తులు తర్వాత వెల్లడించారు. అదనంగా, 'నాటో'లో ఉక్రెయిన్ సభ్యత్వాన్ని అందించడానికి పాశ్చాత్య కూటమి నిరంతర ప్రయత్నాలు రష్యాకు ఆమోదయోగ్యం కాదు. ఈ విధంగా రష్యాను చుట్టుముట్టడానికి ఒక దశాబ్దానికి పైగా అమెరికన్లు కొనసాగించిన రెచ్చగొట్టుడు చర్యలు రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి కారణమయ్యాయి.

పశ్చిమ దేశాలు ఈ ప్రాంతంలో ఆధిపత్య భ్రమలను విడనాడి రష్యాను ఆందోళనకు గురిచేస్తున్న అంశాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటేనే శాంతి లభిస్తుంది. యుద్ధ పిపాసి అమెరికా, దాని మిత్రదేశాలు అందుకు ప్రధాన అడ్డంకిగా వున్నాయి. మితవాద జాత్యహంకార ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్‌స్కీ వారి ఆయుధంగా వున్నాడు. ఉక్రెయిన్‌లో పాశ్చాత్య ఎత్తుగడలను ప్రపంచం అర్థం చేసుకున్నందున ఇక్కడ వారి ఆటలు సాగడంలేదు.

/ 'దేశాభిమాని' సంపాదకీయం /

జనవాక్యం

రోడ్లు అధ్వాన్నం

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలంలో రోడ్ల పరిస్థితి బాగోలేదని వైసిపి నేత విజయసాయి రెడ్డి పెదవి విరిచారు. దుగ్గిరాల మండలమే కాదు. రాష్ట్రమంతా రోడ్లు అధ్వాన్నంగా ఉన్న వైనం పత్రికలు గత నాలుగేళ్ళుగా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. పైగా ఎల్లో పత్రికలు, కుల పత్రికలు, తప్పుడు రాతలు రాస్తున్నాయని అవహేళనగా మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు గుంతలు పూడుస్తుంటే అడ్డుకుని, కేసులు పెట్టిన ఉదంతాలు ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుంటే 20, 25 రోజుల్లో మరమ్మత్తులు చేస్తామని హడావుడి కబుర్లు చెబుతున్నారు. నాలుగేళ్లగా చేయనిది ఇప్పుడు చేస్తానంటే నమ్మేదెలా!

- గరిమెళ్ల రామకృష్ణ,
ఏలూరు, ఏలూరు జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

పోటీ చేసే స్థానాలపై అస్పష్టత

అయోమయంలో జనసేన కార్యకర్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి, జనసేన పొత్తులో భాగంగా 24 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన వాటిలో ఐదు స్థానాలను మాత్రమే వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో మిగిలిన స్థానాల విషయంలో అస్పష్టత కొనసాగుతోంది. ఐదు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ మిగిలిన స్థానాల విషయంలో మాటమాత్రం కూడా చెప్పకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. మరోవైపు అధికారికంగా ప్రకటించిన స్థానాల్లో కూడా టిడిపి, జనసేన క్యాడర్ మధ్య కొంత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే సమయంలో కాపు సంక్షేమ సంఘం నాయకులు హరిరామ జోగయ్య రెండున్నర సంవత్సరాల ముఖ్యమంత్రి పదవి, అధికార బదలాయింపు విషయంపై లేఖ రాయడం చర్చకు తెరలేపింది. విజయవాడ పశ్చిమ సీటు జనసేనదేనని, పోటీ చేసేది తానేనని ఆ పార్టీ నాయకులు పోతిన మహేష్ ప్రకటించుకుంటుండగా ఇదే సీటు కోసం టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే బుద్దా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ పోటీ పడుతున్నారు. దీంతో ఆ సీటు విషయం విజయవాడ నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. రాజమండ్రి రూరల్ సీటు కోసం టిడిపి నుంచి సిటింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జనసేన పార్టీలో కీలకనేత కందుల దుర్గేష్ సీటు తమదంటే, తమదేనని ప్రచారం చేసుకున్నారు. వివాదం జఠిలం కావడంతో రెండు పార్టీల అధిష్టానాలు జోక్యం చేసుకుని రాజమండ్రి రూరల్ నుంచి టిడిపి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిడదవోలు నుంచి జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం. పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం, ఉంగుటూరు, పోలవరం, పాలకొల్లు, నిడదవోలు నుంచి జనసేన పోటీ చేస్తుందని ప్రచారం జరుగుతోంది. విశాఖ దక్షిణం తదితర స్థానాలు జనసేనకు కేటాయించనున్నట్లు సమాచారం. బిజెపి కూడా పొత్తులో కలిసి వస్తే వాటికి ఇచ్చే స్థానాలు కొన్ని జనసేన కోటా నుంచి ఉండవచ్చని తెలుస్తోంది. సర్దుబాటు విషయంలో ఆయా సీట్లను బిజెపి ఇవ్వాల్సి వస్తే వాటికి బదులు వేరే స్థానాలు కోరుకునే అవకాశం కూడా లేకపోలేదు. ఈ గందరగోళం సాగుతుండగానే నరసాపురానికి చెందిన మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం హైదరాబాద్ జనసేన కార్యాలయంలో పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. దీంతో నరసాపురం టికెట్ కొత్తపల్లికి దక్కవచ్చని ప్రచారం సాగుతోంది.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ ఆఫీస్: నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్న సలై, చెన్నై-600002.

స్వాధీనత ప్రకటన (యు/ఎస్ రూలు 8 (1) - స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెస్సెర్స్. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీఎన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 నందు చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సదరు నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీలను పిలువడమైనది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నందలి రూలు 8 తో చదువుతూ సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనదని ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెసెర్స్.ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	లాంఛనప్రాయ స్వాధీనతా తేది
1	శాఖ: విజయవాడ లోన్ ఎకౌంట్ నెం.: EMFVJAWD0023565 రుణగ్రహీతలు: శ్రీ. షేక్ బాజి, సహ రుణగ్రహీత- శ్రీమతి. షేక్ మస్తాని	అంశం-1 : గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, మంగళగిరి మండలం, పెద్దవడ్లపుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.241/ఎ2 లో రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డో.నం.2-2 వద్ద, 2వ బ్లాక్, మూల్యాంకనం నం.3201, కొలత : అవిభక్త వాటా 38.62 చ.గ.లు. బయట 270-4 చ.గ.లు. లేదా 226-0 చ.మీ.లు. ఉత్తరం : సర్కార్ ఆర్ అండ్ బి రోడ్డు, 30.00 అ.లు., దక్షిణం : 4 అ.లు. ఉమ్మడి నడక మార్గం 30.00 అ.లు., తూర్పు : నాగళ్ల ఉమామహేశ్వరరావు గోడ 81-00 అ.లు., పడమర : సతికల శివయ్య ఆసిఈత 81-00 అ.లు., కొలతలు : గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న 270-4 చ.గ.లు. లేదా 226-0 చ.మీ.లు. అంశం-2 : గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, మంగళగిరి మండలం, పెద్దవడ్లపుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.241/ఎ2 లో రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ 1వ అంతస్తు, ప్లాట్ నం.:202, మూల్యాంకనం నం.3201, కొలత : 1214-0 చ.అ.లు. క్రింది విధంగా ఉన్న **హద్దులు :** తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మెట్లకేస్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. కొలతలు : గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా వద్ద ఉన్న కొలత 1214 చ.అ.లు.	04-09-2023 & 1859421	21-02-2024

తేది: 27.02.2024, ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

kotak
నమోదిత కార్యాలయం: నం.27-బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబాయి-400051. **శాఖ కార్యాలయం:** #6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన నోటీసు.

దిగువసంతకందారు అయిన కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 అర్థంలో ఉన్న బ్యాంకింగ్ కంపెనీ దీని రిజిస్టర్డ్ ఆఫీస్: 27బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై-400051, వద్ద ఉంది. మరియు #6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082 వద్ద ఉన్న దీని రీజినల్ కార్యాలయం (ఇకపై "ది బ్యాంక్/కెఎమ్‌బిఎల్" గా సూచిస్తారు), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 కింద నియమించారు దీని ద్వారా మీకు ఈ క్రింది నోటీసును జారీ చేస్తుంది.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 రూల్ 3 మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం ఈ నోటీసు జారీ చేయబడింది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు కస్టమర్ పేరుతో పాటు లోన్ ఎకౌంట్ నం.లు.	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం	తనఖా ఆస్తి యొక్క వివరణ
లోన్ ఎకౌంట్ నం.HF39233092 CRN No. 246450974 1) **శ్రీ.నల్లబొత్తుల శివరామ్,** తండ్రి. శ్రీ.నల్లబొత్తుల నాగేశ్వరరావు, పద్మాస్ రెసిడెన్సీ, డో.నం.53-192, ఎఫ్.నం.201, పైప్ లైన్ రోడ్డు, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001. **ఇక్కడ కూడా :** **1. నల్లబొత్తుల శివరామ్,** తండ్రి. శ్రీ.నల్లబొత్తుల నాగేశ్వరరావు, శ్రీ సాయి కృష్ణ టవర్స్, డో.నం.63-205/1, ఎఫ్.నం.301, నందివెలుగు రోడ్డు, బాలాజీ నగర్, గుంటూరు-522001. **ఇక్కడ కూడా :** **1. శ్రీ.నల్లబొత్తుల శివరామ్,** కేరాఫ్. మెసెర్స్. శ్రీ.హేమలత మెడికల్ సిస్టమ్, 127/114, 1వ అంతస్తు, 5వ భవనం, స్టార్ హాస్పిటల్ రోడ్డు, పాత క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు-522001. **(రుణగ్రహీత)** **2. శ్రీమతి. నల్లబొత్తుల భార్గవి,** భర్త. శ్రీ.నల్లబొత్తుల శివరామ్, పద్మాస్ రెసిడెన్సీ, డో.నం.53-192, ఎఫ్.నం.201, పైప్ లైన్ రోడ్డు, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001. **ఇక్కడ కూడా :** **2. శ్రీమతి. నల్లబొత్తుల భార్గవి,** భర్త. శ్రీ.నల్లబొత్తుల శివరామ్, శ్రీ సాయి కృష్ణ టవర్స్, డో.నం.63-205/1, ఎఫ్.నం.301, నందివెలుగు రోడ్డు, బాలాజీ నగర్, గుంటూరు-522001. **(సహ రుణగ్రహీత/హామీదారు)**	డిమాండ్ నోటీసు తేదీ: 23-ఫిబ్రవరి-2024 ఎన్‌పిఎ తేదీ: 11-02-2024, పూర్తి బకాయి మొత్తం రూ.29,76,596.54/- (ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే) 14.02.2024 నాటికి.	**క్రింది ఆస్తులపై తనఖ** అవిభక్త పేర్కొనబడని మరియు విడదీయలేని వాటా కొలత (అనగా) 46.1876 చ.గ.లు. లేదా 38.6188 చ.మీ.లు. షెడ్యూల్-ఎ ఆస్తి సైట్ బయట వాటా అనగా.. 1154.69 చ.గ.లు. లేదా 965.47 చ.మీ.లు.తో పాటు శ్రీ సాయికృష్ణ టవర్స్ యొక్క 4వ అంతస్తులో బేరింగ్ ఫ్లాట్ నం.301తో ప్రతిపాదిత ఫ్లింత్ ఏరియా 1030 చఅ.లు. (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) పైన పేర్కొన్న సైట్ వాటా కొరకు కేటాయించిన మొత్తం నిర్మాణం. **ఫ్లాట్ నం.301 సరిహద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్. సదరు శ్రీ సాయికృష్ణ టవర్స్ యొక్క స్టిల్ట్, (గ్రౌండ్, ఒకటవ, రెండవ మరియు మూడవ అంతస్తుల పైన అనగా.. 4వ అంతస్తు, ఈ సరిహద్దుల ఫ్లాట్ నం.301 తో పాటు అన్నీ సౌకర్యాలతో మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు దానికి సంబంధించిన సౌలభ్య హక్కులు మొదలైనవి., మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కేటాయించబడిన ఒక రెండు వీలర్స్ పార్కింగ్ తో కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. **స్థలం సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ బేరింగ్ నం.5 మరియు 10, 134.01 అ.లు., **దక్షిణం :** 30 అ.లు. వెడల్పు రోడ్డు 80 అ.లు., **పడమర :** ప్లాట్ బేరింగ్ నం.13, 2, 125.05 అ.లు., **ఉత్తరం :** 30 అ.లు. వెడల్పు రోడ్డు 80 అ.లు.

తేది: 27.02.2024
ప్రదేశం: గుంటూరు
సం/- (అధీకృత అధికారి)
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life
కార్పొరేట్ ఆఫీసు: చోల క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032, తమిళనాడు.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క నియమాల క్రింద.

క్రింది సంతకందారు **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ కంపెనీ) యొక్క **అధికారిగా,** చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరబడినది. డిమాండ్ నోటీసులను రుణగ్రహీతలు తిరస్కరించుచున్నారని క్రింది సంతకందారు భావించి, అందుకుగాను రూల్స్ ప్రకారం ప్రకటనను ఇంటి గోడపై అతికించి మరియు ప్రచురిస్తున్నారు. డిమాండ్ నోటీసుల్లోని సారాంశ విషయాలను ఇందు దిగువ ఇవ్వబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా	రుణ మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తాలు	ఆస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ
1.	Loan A/c. No(s). : HL21VJI000077199 **1. శ్రీ/శ్రీమతి మణికంఠ పోత్రు,** **2. శ్రీ/శ్రీమతి దండు భవాని, ఇరువురి నివాసం:** 5-72, తాడంకి, పమిడిముక్కల, వాటర్ ట్యాంక్ దగ్గర, కృష్ణా-521 256, ఆం.ప్ర., **మొబైల్ నం.:** 9014316797; **మరియు:** యాకమ్రు, తోట్లవల్లూరు, మెయిన్ రోడ్, కృష్ణా-521 163, ఆం.ప్ర.; **మొబైల్ నం.:** 90143 16797.	₹ 22,00,000/-	22.02.2024 **21.02.2024 నాటికి రూ. 23,19,384/- (రూపాయలు ఇరువై మూడు లక్షల పందొమ్మిది వేల మూడు వందల ఎనభై నాలుగు మాత్రమే)**	కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్-రిజిస్ట్రీ, తోట్లవల్లూరు మండలం, యాకమూరు గ్రామపంచాయతి, యాకమూరు గ్రామం, **"శ్రీనివాస గృహకల్ప"** వద్ద గల ప్లాట్ నం.1, ఆర్.ఎస్.నం.8/3, 11/1, 11/2, 11/3,లో ప్లాట్ నం.1లో 628.56చ.గ.లు పూర్తి విస్తీర్ణంనకుగాను 53.50చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని ఉమ్మడిభాగంతో పాటు 112.0చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో 180చ.అ.ల ఉమ్మడి ఏరియా, 900చ.గ.ల ఫ్లింత్ ఏరియాతో **"శ్రీ లహరి"** అపార్టుమెంట్, రెండవ అంతస్తు, డోర్ నం.1-282/2ఎ లో ఫ్లాట్ నం.2ఎ యొక్క సైటు ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఆర్ & బి రోడ్-56.2అ.లు; **దక్షిణం:** ఇతరుల ఆస్తి-94.9అ.లు; **పడమర:** ప్లాట్ నం.2-56.10అ.లు; **ఉత్తరం:** 40అ.ల వెడల్పు రోడ్డు-105.6అ.లు ఫ్లాట్ 2ఎ. **సరిహద్దులు: (శ్రీ హరి అపార్టుమెంట్ యొక్క మొదటి అంతస్తులో డబుల్ బెడ్ రూమ్): తూర్పు:** ఒపెన్ టు స్కై; **దక్షిణం:** ఒపెన్ టు స్కై; **పడమర:** ఉమ్మడి కారిడార్, మెట్లు& లిఫ్ట్; **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.
2.	Loan A/c. No(s). : HL25NUK000091448 **1. శ్రీ/శ్రీమతి కలంగి శివకుమారి (చట్టబద్ధ వారసులు, సహ-రుణగ్రహీత అదే విధంగా కీ॥శే॥ శ్రీ కలంగి సత్యనారాయణ భార్య), 2. శ్రీ/శ్రీమతి కలంగి అనుషా (చట్టబద్ధ వారసులు అదేవిధంగా కీ॥శే॥ కలింగ సత్యనారాయణ కూతురు), 3. శ్రీ/శ్రీమతి కలంగి అరవింద్ (చట్టబద్ధ వారసులు అదే విధంగా కీ॥శే॥ శ్రీ కలింగ సత్యనారాయణ కుమారుడు)** **అందరి నివాసం:** డోర్ నం.34-143/4, రెవెన్యూ వార్డు 1, శ్రీనివాస నగర్, వినుకొండ, పల్నాడు, ట్యాంక్ బజార్ దగ్గర, గుంటూరు-522 647, ఎ.పి., **మొబైల్ నం.:** 98490 00656; **మరియు:** రెవెన్యూ వార్డు-1, శ్రీనివాస నగర్, ట్యాంక్ బజార్ దగ్గర, గుంటూరు-522 647., **మొబైల్ నం.:** 98490 00656.	₹ 20,00,000/-	22.02.2024 **21.02.2024 నాటికి రూ. 21,12,385/- (రూపాయలు ఇరువై ఒక్క లక్షల పన్నెండు వేల మూడు వందల ఎనభై ఎనిమిది మాత్రమే)**	సర్వే నం.401/2లోకి వచ్చు పల్నాడు జిల్లా, వినుకొండ టౌన్, వినుకొండ మున్సిపాలిటీలో గల డోర్ నం.34-144గల ల్యాండ్ & భవనము యొక్క మొత్తం భాగం. **విస్తీర్ణం:** 75.55చ.గ.లు మరియు **సరిహద్దులు: తూర్పు:** 10అ.ల వెడల్పు బజార్ 17.0అ.లు, **పడమర:** పసుపులేటి రాఘవయ్యకు చెందిన సైటు 17.0అ.లు, **ఉత్తరం:** పరుచూరి కాసి విశ్వనాథం సైటు 40.0అ.లు; **దక్షిణం:** రాతికింద సుబ్బారావు సైటు 40.0అ.లు అన్ని ఈజిమెంట్ హక్కులన్నింటితో.

సెక్యూర్డ్ క్రెడిటర్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, మొత్తాల రియలైజేషన్ తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు& వ్యయాలతోపాటు ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజుల్లోగా** ఇందు పై పేర్కొన్న డిమాండ్ నోటీసులుతో అనుసరించి, డిమాండ్‌చేసిన మొత్తాలను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా రుణగ్రహీతలకు సలహా ఇవ్వబడుచున్నది. రుణగ్రహీతలచే పొందిన రుణ సదుపాయాలు కు రుణగ్రహీతలచే సెక్యూర్డ్ అసెట్స్‌ను తాకట్టుపెట్టుట జరిగింది. రుణగ్రహీతలు పూర్తి రుణ మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినందన, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రియలైజ్ మొత్తాలు మరియు దాని క్రింది రూల్స్ మరియు చట్టం క్రింద అందుబాటులోగల ఇన్‌వోకింగ్ ఏదేని ఇతర రెమెడీ ద్వారా లేదా అమ్మకం ద్వారా దానిని బదిలీచేయుటకు పరమితి పెట్టకుండా సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద హక్కులన్నింటినీ వినియోగిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిని కవరుచేయుటకు తాకట్టుపెట్టిన ఆస్తుల అమ్మకం లేదా బదిలీ హక్కులను వినియోగించుటకు ముందు అట్టి విలువ సరిపోని పిమ్మట, మిగతా బకాయిలను రికవరీచేయుటకు చట్టపరమైన చర్యలను సెక్యూర్డ్ క్రెడిటర్ తీసుకొంటారు. ఈ అంశం ఏదేని ఇతర చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులోగల అన్ని ఇతర అంశాలు అదనం& స్వతంత్రం.

సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)కు రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది మరియు తదుపరిగా చట్టం యొక్క సెక్షన్ 13(13)కు, ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఏదైతే సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద, సెక్యూర్డ్ అసెట్స్ దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలు (వ్యాపారం యొక్క సాధారణ కోర్స్‌లో ఇతరత్రా) రూపేనా బదిలీచేయలేరు లేదా సెక్యూర్డ్ అసెట్‌తో లావాదేవీలు జరుపుట లేదా డిస్పోజ్‌చేయుట నుండి రుణగ్రహీతలు నిషేదింపబడుదురు. డిమాండ్ నోటీసు యొక్క కాపీని అవసరమైనచో, దానిని క్రింది సంతకందారుని నుండి కార్యాలయ పనివేళల్లో స్వీకరించవచ్చును.

సం/-
ప్రదేశం: విజయవాడ/ వినుకొండ, ఆం.ప్ర.
తేది: 22.02.2024.
అధీకృత అధికారి,
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు మరియు భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నోటీసు నెం.83 నుండి 89/టిఓ/ఇఇ/ఆర్ అండ్ బి/కనిగిరి/2023-24, తేది : 21.02.2024
ప్రకాశం జిల్లాలో రోడ్ల పనులకు గాను 7 పనులు కొరకు ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. అంచనా విలువ : 7 పనులు కొరకు రూ.39.70 లక్షలు. టెండర్ షెడ్యూల్సు ఆన్‌లైన్ tender.apeprocurement.gov.in వద్ద 27.02.2024, సా.4 గం. వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
DIPRNo:13206/CL/ADVT/1/1/2021-22 (ఆర్ అండ్ బి) డివిజన్, కనిగిరి.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కారి చౌక్, దాదర్ (పశ్చిమం), ముంబై-400028.
టెలి: 022-26544000, ఇ-మెయిల్:Mumbai@omkaraarc.com
నమోదిత కార్యాలయం : నం.9, ఎం.పి.నగర్, మొదటి వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607.
సిఐఎన్: U67100TZ2014PTC020363 / www.omkaraarc.com

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

అనుబంధం-4 (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)

ఏదైతే, దిగువసంతకందారు **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్)** యొక్క అధీకృత అధికారిగా, కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద కంపెనీ ఇన్‌కార్పొరేట్ చేయబడినది మరియు అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తో నమోదుచేసుకొని ఉన్నది, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ("ది సర్ఫేసీ యాక్ట్, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద దాని సిఐఎన్ నం.:**U67100TZ2014PTC020363** ఉన్న మరియు దాని నమోదిత కార్యాలయం : **9, ఎమ్.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607** మరియు కార్పొరేట్ ఆఫీసు: **సి/515, కనాకియా జిల్లాయిన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ యొక్క జంక్షన్, బికెసి అనెక్స్, ఇక్వినోక్స్ దగ్గర, కుర్ల (వెస్ట్), ముంబయి-400070** వద్ద ఉన్న ఓంకార పిఎస్ 33/2021-22 యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంతో వ్యవహరిస్తూ, **1. కృష్ణ గలం (దరఖాస్తుదారు), 2.సింగారమ్మ గలం (సహ దరఖాస్తుదారు), 3. సుబ్బారావు అత్మకూరి (హామీదారు)** తో పాటు వైడ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 25.01.2022, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద ఐఆర్ఇపి క్రెడిట్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఇపి) నుండి క్రింది సెక్యూరిటీస్‌తో దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారుల పూర్తి బకాయి యొక్క అన్ని హక్కులు, టైటిల్స్ మరియు వడ్డీని ట్రస్ట్ సేకరిస్తుంది.
పేర్కొన్న రుణ అసైన్‌మెంట్‌కు అనుగుణంగా, ఓఎఆర్‌పిఎల్ ఐఆర్ఇపి యొక్క షూస్‌లోకి అడుగుపెట్టింది, మొత్తం బకాయిలను తిరిగి పొందేందుకు మరియు సెక్యూరిటీల అమలుకు అర్హత పొందింది మరియు ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ద్వారా 02.07.2022న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. పిలువబడిన 1. కృష్ణ గలం (దరఖాస్తుదారు), 2. సింగారమ్మ గలం (సహ దరఖాస్తుదారు), 3. సుబ్బారావు ఆత్మకూరి (హామీదారు) పేర్కొన్న నోటీసులో చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.3,34,975.60/- (మూడు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయల అరవై పైసలు మాత్రమే)** 18.05.2022 నాటికి నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోపాటు కాంట్రాక్చువల్ రేటున, వాస్తవ వడ్డీ/ దానిపై రియలైజ్డ్ వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/తాకట్టుదారులు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరడమైనది.
1. జిఎస్032ఎల్ఎపి736127, 2.(ఎ) శ్రావన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, (బి) వట్టికుటి సైదారావు, (సి) సందీప వట్టికుటి, (డి) శ్రావన్ స్పైసెస్, అందరి నివాస చిరునామా: 26/8/87, శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, మస్తాన్ దర్గ వెనుక వైపు, ఫ్లాట్ నం.2బి, నాగారం పాలెం, గుంటూరు-522 004. **మరియు:** పెదకురపాడు గ్రామం, గ్రామపంచాయతి, పెదకురపాడు మండలం, ఎస్.ఆర్.ఒ. పెదకురపాడు, గుంటూరు వద్ద సర్వే నం.557/బి1, ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947 వద్ద ఆర్ఎస్ నం.557.బి, ఎక.0.40సెంట్ల విస్తీర్ణపు బహిరంగ ల్యాండ్. **మరియు:** ఫ్లాట్ నం.502, అనీష్ రెసిడెన్సీ, 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు-522 004. **మరియు:** ఫ్లాట్ నం.502, అనీష్ రెసిడెన్సీ, 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు-522 004. **3. శ్రావన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్,** వట్టికుటి సైదారావు, సందీప వట్టికుటి, శ్రావన్ స్పైసెస్.	**4. తేది: 12 సెప్టెంబర్, 2023,** **5.** సెప్టెంబర్ 09, 2023 నాటికి **రూ.2,09,75,075.74 పైసలు** (రూపాయలు రెండు కోట్ల తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల డెబ్బై ఐదు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) సెప్టెంబర్ 09, 2023 నుండి పూర్తి మొత్తాలు చెల్లించునాటికి 18% తదుపరి వడ్డీతో మా నోటీసులో డిమాండ్ చేసినట్లుగా ఇతర చార్జీలుతోపాటు, ఈ నోటీసు తేది నుండి 30 రోజుల చట్టబద్ధ కాలవ్యవధిలోగా. **6. 13 డిసెంబర్ 2023,** **7. సెప్టెంబర్ 08, 2023 నాటికి రూ.2,09,75,075.74 పైసలు** (రూపాయలు రెండు కోట్ల తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల డెబ్బై ఐదు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే)	8. గుంటూరు యొక్క ఎస్ఆర్ఓ పెదకురపాడు పరిధిలో మరియు పెదకురపాడు మండలం, పెదకురపాడు గ్రామం& గ్రామపంచాయతి లో గల తేది: 20.04.2018 నాటి దరఖాస్తు నం. ఎన్ఎల్సిఆర్11800014769 ఆధారంగా వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర భూమిగా మార్పుచెందిన ల్యాండ్ రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947గా సబ్సీక్వెంట్ సర్వే నం.557/బి1, ఆర్.ఎస్.నం.557.బి లో ఎక.0.40సెంట్లు లేదా 1936చ.గ.ల విస్తీర్ణంతో బహిరంగ ల్యాండ్ మార్పుచెందిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ఆర్& బి రోడ్, దక్షిణం: సర్కార్ కండవ డొంక రోడ్, పడమర: జవ్వాజి శ్రీహతి రావుకు చెంది ల్యాండ్, ఉత్తరం: షా రమేశ్ కుమార్ జైన్‌కు చెందిన ల్యాండ్.	**9.రూ.3,21,00,000/- (రూపాయలు మూడు కోట్ల ఇరువై ఒక లక్షలు మాత్రమే)** **10. రూ.32,10,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షల పది వేలు మాత్రమే)** **11. (బిడ్ పెంపుదల విలువ: రూ.5,000/-)**	**12. 29.03.2024 ఉ॥11:00గం.లు నుండి మ॥2:00గం.లకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)** **13. 28.03.2024న సా॥5:00 గం.ల వరకు,** **14. 14.03.2024న ఉ॥ 11:00గం.లు నుండి సా॥5:00గం. మధ్య.**

1. ఆసక్తిగల పాల్గొను/బిడ్డరుదారులందరూ వెబ్‌సైట్. https://sarfaesi.auctiontiger.net & https://protium.co.in/..ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది. వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించవచ్చును: మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, సంప్రదించాల్సిన వారు: శ్రీ రామ్ శర్మ, సంప్రదించు నంబరు: 8000023297/ 079-35022182. ఇమెయిల్ ఐడి: : ramprasad@auctiontiger.net ,support@auctiontiger.net
2. నియమాలు& నిబంధనల పై తదుపరి వివరాల కొరకు దయచేసి దర్శించండి: ఇ-వేలంలో పాల్గొనుటకు https://sarfaesi.auctiontig.net & https://protium.co.in/

ఇది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన అని కూడా భావించగలరు.

తేది: 27.02.2024, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి. ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

స్వదేశంలోనే పరాయి వాళ్లమయ్యాం

- పంజాబ్‌-హర్యానా సరిహద్దుల్లో రైతుల ఆవేదన

ఢిల్లీలో రైతుల ఆందోళన

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రీత్‌పాల్‌

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సొంత దేశంలోనే పరాయి వాళ్లమయ్యామంటూ రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధరకు (ఎంఎస్‌పి) చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ 'ఢిల్లీ చలో' మార్చ్‌కు వచ్చి, 14 రోజులుగా పంజాబ్‌-హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీ సరిహద్దుల్లో వద్ద వేచివున్న రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. అమృత్‌ సింగ్‌ అనే రైతు మాట్లాడుతూ.. సొంత దేశంలో పరాయి వాళ్లం అయిపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఒక వస్తువు తయారీదారు దాని ధరను నిర్ణయిస్తున్నారని, రైతుకు ఆ హక్కు లేకుండా పోయిందని అన్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధతపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీనే అమలు చేయాలని అడుగుతున్నామన్నారు. 'ఇంట్లో ఏదైనా సమస్య ఉంటే, దాన్ని కుటుంబ పెద్ద దృష్టికి తీసుకెళ్తాం. మేం కూడా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లాలనుకుంటున్నాం. మమ్మల్ని శత్రువులుగా చూస్తూ లాఠీలతో కొట్టిస్తూ, టియర్‌ గ్యాస్‌ వంటివి ప్రయోగిస్తున్నారు' అని పేర్కొన్నారు. రైతుల డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నదాతలు స్పష్టం చేశారు.

రైతును గోనె సంచిలో కుక్కి... కొట్టిన హర్యానా పోలీసులు

ఈ నెల 24న ప్రీత్‌పాల్‌ సింగ్‌ (ఆ కుటుంబం ఏకైక కుమారుడు)ను చివరకు హర్యానాలోని రోహ్‌తక్‌ పిజిఐ నుండి పోస్ట్‌ గ్రాడ్యుయేట్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ మెడికల్‌ ఎడ్యుకేషన్‌ అండ్‌ రీసెర్చ్‌ (పిజిఐ) చండీగఢ్‌కు మార్చారు. అక్కడ ఆయన తీవ్ర గాయాలతో అడ్మిట్‌ అయ్యారు. ఆయన కాలు, ముక్కు, దవడలో పగుళ్లు, శరీరంపై తీవ్రమైన గాయాలు ఉన్నాయి. సంగ్రూర్‌ జిల్లా మూనక్‌ సబ్‌ డివిజన్‌లోని నవాంగావ్‌ గ్రామానికి చెందిన ప్రీత్‌పాల్‌ను ఈ నెల 21న పంజాబ్‌ వైపు ఖనౌరీ సరిహద్దు నుండి హర్యానా పోలీసులు పట్టుకున్నారు. గోనె సంచిలో కుక్కి, నిర్దాక్షిణ్యంగా కొట్టారు. ప్రీత్‌పాల్‌ తల్లి లఖ్వీర్‌ కౌర్‌ తన కుమారుడి శస్త్రచికిత్స కోసం పిజిఐ చండీగఢ్‌లో ఉన్న ఆమె, జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ నెల 21న ప్రీత్‌పాల్‌ పంజాబీ భూభాగంలోని ఖనౌరీ సరిహద్దులో ఉన్నాడు. హర్యానా పోలీసులు రైతులపై అకస్మాత్తుగా టియర్‌ గ్యాస్‌ షెల్స్‌ విసరడం ప్రారంభించారు. రైతులు తమను తాము రక్షించుకోవడానికి పరిగెత్తడం ప్రారంభించినప్పుడు, హర్యానా పోలీసులు ఖనౌరీ సరిహద్దును దాటి నా కొడుకును ఎత్తుకెళ్లారు. గోనె సంచిలో పడేసి కొట్టారు. కోర్టులో వరకు కర్రలు, రాడ్లతో నిర్దాక్షిణ్యంగా కొట్టారు' అని చెప్పారు. 'ప్రీత్‌పాల్‌ రెండు మొబైల్‌ ఫోన్లను తీసుకెళ్లాడు. ఒకటి హర్యానా పోలీసులు లాక్కోగా, రెండోది ఆయన జేబులో ఉండిపోయింది. నా కొడుకును కొట్టిన తరువాత, పొలాల్లో విసిరేశారు. కానీ తరువాత వారు ఆయన పరిస్థితిని చూసి, హర్యానాలోని నర్వానాలోని ఒక ప్రైవేట్‌ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రీత్‌పాల్‌ను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్తున్నప్పుడు, ఆయన కాల్‌ చేసి, జింద్‌ జిల్లా నర్వానాకు తీసుకెళ్లినట్లు తెలియజేశాడు' అని ఆమె పేర్కొన్నారు. 'ఈ విషయాన్ని హర్యానాలోని మా బంధువులకు సమాచారం ఇచ్చాం. వారు అంబులెన్స్‌ను వెంబడించగలిగారు. మొదట నర్వానాలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పిజిఐ రోహ్‌తక్‌కు రిఫర్‌ చేశారు. అక్కడ నా కొడుకు మూడు రోజులు ఉన్నాడు' అని ఆమె తెలిపారు.

పిజిఐ రోహ్‌తక్‌లో హర్యానా పోలీసులు, సివిల్‌ దుస్తుల్లో ఉన్న కొందరు ప్రీత్‌పాల్‌ గది బయట మోహరించడంతోపాటు, ఏ ఫోన్‌ కాల్‌ వచ్చినా సివిల్‌ డ్రెస్‌లో ఉన్న మగవాళ్లు తమను అనుసరించేవారని, మాట్లాడింది వినడానికి ప్రయత్నించేవారని, రాత్రింబవళ్లు తమను ట్రాక్‌ చేస్తూనే ఉన్నారని చెప్పారు. మీడియాతో మాట్లాడవద్దని బెదిరించారని తెలిపారు. రైతు సంఘం నాయకుడు బల్దేవ్‌ సింగ్‌ సిర్సా పంజాబ్‌కు తాము తిరిగి వెళ్లడానికి, ఆసుపత్రిలో ఉన్న సమయంలోనూ సహాయం చేశారని చెప్పారు.

ఆదివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రీత్‌పాల్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. రైతు సంఘాలు పంజాబ్‌ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రీత్‌పాల్‌ పంజాబ్‌కు తిరిగి రావడం సాధ్యమైంది. పంజాబ్‌ చీఫ్‌ సెక్రటరీ అనురాగ్‌ వర్మ, హర్యానా చీఫ్‌ సెక్రటరీ సంజీవ్‌ కౌశల్‌కు ప్రీత్‌పాల్‌ సింగ్‌ను చికిత్స కోసం తిరిగి పంపాలని లేఖ పంపారు. ప్రీత్‌పాల్‌ సింగ్‌ నివాసానికి ఎస్‌కెఎం నేతలు వెళ్లి, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

- రాష్ట్రపతి ముర్ముకు మల్లికార్జున్‌ ఖర్గే లేఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం సైన్యంలో ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌ పథకం కారణంగా సాయుధ దళాల్లో యువతకు అన్యాయం జరుగుతోందని, వారి ఉపాధి పోతోందని కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ ఖర్గే విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం ఆయన లేఖ రాశారు. కేంద్రం నిర్ణయంతో రెండు లక్షల మంది యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, ఉద్యోగాలపై నిరాశ పెరిగిపోయిందని తెలిపారు. ఎంతో మంది యువత ఆత్మహత్య చేసుకున్నారని, వారికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. '2019–22 మధ్యకాలంలో దాదాపు రెండు లక్షల మంది త్రివిధ దళాల్లో ఎంపికయ్యారు. ఎన్నో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి దళాల్లో వారు కొలువులు సంపాదించారు. జాయినింగ్‌ లెటర్ల కోసం ఎదురు చూశారు. వారి ఆశలను సమాధి చేస్తూ ప్రభుత్వం అగ్నిపథ్‌ పథకంతో నియామకాలను చేపట్టలేకపోయింది. ఈ పథకం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని ఆర్మీ మాజీ చీఫ్‌ జనరల్‌ ఎంఎం నరవాణే ఒక పుస్తకంలో రాశారు. ఈ పథకం వివక్షతో కూడినది. దీని కింద నియమితులైన వారికి నాలుగేళ్ల ఉద్యోగం కల్పించి.. తరువాత వారిని వదిలేస్తే.. దేశవ్యాప్తంగా నిరుద్యోగిత రేటు పెరిగిపోతుంది' అని లేఖలో ఖర్గే పేర్కొన్నారు.

పాత రిక్రూట్‌మెంట్‌ స్కీమ్‌ తెస్తాం : సచిన్‌ పైలట్‌

అగ్నిపథ్‌ను రద్దు చేస్తామని, పాత సాయుధ సేవల రిక్రూట్‌మెంట్‌ స్కీమ్‌ను తిరిగి ప్రవేశపెడతామని కాంగ్రెస్‌ నేత సచిన్‌ పైలట్‌ హామీ ఇచ్చారు. సోమవారం నాడిక్కడ ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎంపి దీపేందర్‌ హుడాతో కలిసి ఆయన మాట్లాడారు. వ్యయ నియంత్రణ చర్యల పేరుతో సాయుధ దళాల నియామక ప్రక్రియతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. సైన్యాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం బలహీనపరిచిందని ఆరోపించారు. అగ్నిపథ్‌ పథకాన్ని తీసుకురావాలని సైన్యం, దాని నాయకత్వం, యువత లేదా ఏ రాజకీయ పార్టీ నుండి ఎలాంటి డిమాండ్‌ లేదని దీపేందర్‌ హుడా అన్నారు. 'ఒకే ర్యాంక్‌, ఒకే పెన్షన్‌' అనే ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చడానికి బదులుగా, ప్రభుత్వం 'నో ర్యాంక్‌, నో పెన్షన్‌' విధానాన్ని అమలు చేసిందని విమర్శించారు.

2023లో 53 లక్షల భారతీయ ఆన్‌లైన్‌ ఖాతాల డేటా ఉల్లంఘన

న్యూఢిల్లీ : గతేడాదిలో మొత్తంగా 53 లక్షల భారతీయ ఆన్‌లైన్‌ ఖాతాలు డేటా ఉల్లంఘనకు గురయ్యాయని ఒక నివేదిక వెల్లడించింది. ప్రైవేట్‌ వర్చువల్‌ నెట్‌వర్క్‌ ప్రొవైడర్‌ సర్ఫ్‌షార్క్‌ సోమవారం వార్షిక నివేదికను విడుదల చేసింది. 'విశ్వసనీయమైన, సున్నితమైన డేటా అనధికార తృతీయ పక్షానికి వెల్లడైంది." అని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. ఆన్‌లైన్‌ సర్వీసుల కోసం రిజిస్టర్‌ కావడానికి ఉపయోగించిన ఇ మెయిల్‌ అడ్రస్‌లను లీక్‌ చేయడం జరిగింది. పాస్‌వర్డ్స్‌, ఫోన్‌ నెంబర్లు, ఇంటర్‌నెట్‌ ప్రొటోకాల్‌ అడ్రస్‌లు, జిప్‌ కోడ్‌లు, డేటా వంటి అదనపు సమాచారంతో ఈ ఖాతాలు లీకయ్యాయని ఆ నివేదిక తెలిపింది. 2023లో ప్రతి నిముషానికి దాదాపు 10 భారతీయ ఖాతాలు లీకయ్యాయని తెలిపింది. ప్రతి వెయ్యి ఖాతాల్లో నాలుగు ఉల్లంఘించబడ్డాయని పేర్కొంది. అత్యంత ఎక్కువగా డేటా ఉల్లంఘనలకు బాధపడిన దేశాల్లో భారత్‌ ఐదో స్థానంలో నిలిచిందని నివేదిక పేర్కొంది. గతేడాది జనవరిలో భారతీయ దుస్తుల తయారీ సంస్థ కేవల్‌ కిరణ్‌ క్లోతింగ్‌ నుండి అత్యంత ఎక్కువగా డేటా ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా 12,32,580 యూజర్‌ ఖాతాలు లీకయ్యాయి. రెండవది ఫర్నీచర్‌ అండ్‌ ఎలక్ట్రానిక్‌ అప్లయన్స్‌ రెంటల్‌ సర్వీస్‌ రెంటోమోజోలో ఏప్రిల్‌లో జరిగింది. 11,63,135 ఖాతాలు లీకయ్యాయి. 2022లో డేటా ఉల్లంఘనలో భారత్‌ ఏడవ స్థానంలో వుంది.

క్విట్‌ డబ్ల్యుటిఓ

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనం పొందాలనే కుతంత్రంలో భాగంగానే పంజాబ్‌ రైతులపై తీవ్ర అణచివేతకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌ లాల్‌ ఖట్టర్‌, హెూం మంత్రి అనిల్‌ విజ్‌ చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర సరిహద్దుల గుండా బలగాలను పంపి రైతులపై బుల్లెట్లు, పెల్లెట్లు, టియర్‌ షెల్స్‌ కాల్చారని, అక్కడ నిలబడి ఉన్న వందలాది రైతు ట్రాక్టర్లను ధ్వంసం చేశారని వారు విమర్శించారు. రైతుల ఆస్తుల ధ్వంసానికి బుల్డోజర్‌ రాజ్‌ను ప్రయోగించారని అన్నారు. ఈ రైతు వ్యతిరేక దాడులను తిప్పికొట్టడమే ట్రాక్టర్స్‌ మార్చ్‌ ఉద్దేశమన్నారు.

సి2 ప్లస్‌ 50 శాతం లాభదాయక రేటుతో ఎంఎస్‌పి చట్టపరమైన హామీ, చౌకగా రేషన్‌ దేశంలోని రైతులు, కూలీల మనుగడకు అత్యంతావశ్యకమని ఎస్‌కెఎం నాయకులు చెప్పారు. వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీలకు, దేశంలోని బడా కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని వారు విమర్శించారు. 'ఒక వైపు వ్యవసాయ ఇన్‌పుట్‌ ధరలు పెంచేస్తూ, మరో వైపు రైతు పండించిన పంటకు ధరలను ప్రభుత్వం దిగ్గోస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార సరఫరా గొలుసును నియంత్రించడం. భూమి, నీటి వనరులను ప్రైవేట్‌ పరం చేయడం వంటి చర్యల ద్వారా రైతు ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేస్తోందని అన్నారు.

కనీస మద్దతు ధర విధానాన్ని ఉపసంహరించుకోవాలని డబ్ల్యుటిఓ విధించిన షరతు దేశంలోని కోట్లాది మంది రైతులపైనే కాదు, దేశ సార్వభౌమాధికారంపై దాడి అని ఎస్‌కెఎం నేతలు హెచ్చరించారు. వీటన్నిటికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్‌ మోర్చా మార్చి 14న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో భారీ కిసాన్‌ మహాపంచాయత్‌ను నిర్వహించబోతున్నదని వారు తెలిపారు.

డబ్ల్యుటిఓ నుండి బయటకొస్తేనే వ్యవసాయ రంగం బతుకుతుంది
ఎఐకెఎస్‌, ఎఐఎడబ్ల్యుయు నేతలు కృష్ణ ప్రసాద్‌, బి వెంకట్‌

దేశ వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యుటిఓ షరతులను భారత ప్రభుత్వం ప్రతిఘటించాలని ఎఐకెఎస్‌ కోశాధికారి కృష్ణ ప్రసాద్‌, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్‌ డిమాండ్‌ చేశారు. అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యుటిఓ సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించరాదని అన్నారు. ఎస్‌కెఎం పిలుపుమేరకు హర్యానాలోని రోహతక్‌ లో సోమవారం జరిగిన ట్రాక్టర్స్‌ మార్చ్‌లో కృష్ణ ప్రసాద్‌, బి వెంకట్‌ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే డబ్ల్యుటిఓ షరతులను వర్ధమాన దేశాలన్నీ ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. దీనికి భిన్నంగా భారత ప్రభుత్వం సంపన్న దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి వారి షరతులను శిరసావహించేందుకు సిద్ధపడడం విచారకరమని అన్నారు. దేశంలో వ్యవసాయానికి, ప్రజా పంపిణీకి సబ్సిడీలు తగ్గించటం, విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం లాంటి విషమ షరతులు వీటిలో ఉన్నాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించారని, దీనితో వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఒకవైపు భారత దేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తుల పండించకుండా అడ్డుకుంటున్న పశ్చిమ దేశాలు, ఇంకోవైపు తమ దగ్గర వృథాగా పడి ఉన్న ఉత్పత్తులను భారత దేశానికి డంప్‌ చేస్తున్నాయని వారు విమర్శించారు.

అమెరికా ప్రజలు తినకుండా వదిలేస్తున్న చికెన్‌ లెగ్స్‌ ను భారతదేశానికి దిగుమతి చేస్తున్నారని అన్నారు. ఈ చికెన్‌ లెగ్‌ పీసులపై 30 శాతంగా ఉన్న దిగుమతి సుంకాలను మోడీ ప్రభుత్వం ఐదు శాతానికి కుదించిందని అన్నారు. చికెన్‌ లెగ్‌ పీస్‌ లు కుప్పలు తెప్పలుగా వచ్చి పడితే మన దేశంలో కోళ్ల పరిశ్రమ ప్రమాదంలో పడుతుందన్నారు.

బాబు చేసింది సున్నా!

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలు ఉంటే తన 58 నెలల పాలనలో 82,039 కుటుం బాలకు 93.29శాతం ప్రయోజనం జరిగిందన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఎవరివల్ల మేలు జరిగిందో ఆలోచించాలని కోరారు. సొంత నియోజకవర్గమైన చంద్రగిరిలో ప్రజలు ఆయన్ను ఓడిస్తే, కుప్పానికి వచ్చి ధనబలంతో బిసి సీటును కబ్జా చేసి నియంతలా కొనసాగుతున్నారన్నారు. 35 ఏళ్లు గెలిచిన కుప్పంలో కనీసం ఇల్లు కట్టుకోవాలనే ఆలోచన చంద్రబాబుకు రాకపోవడం దారుణమన్నారు.

భరత్‌ను గెలిపిస్తే మంత్రిని చేస్తా

కుప్పం నుండి వైసిపి అభ్యర్థి భరత్‌ను గెలిపిస్తే, మంత్రి పదవి ఇస్తానని జగన్‌ చెప్పారు. 'ఎంఎల్‌సి భరత్‌ను కుప్పం ఎంఎల్‌ఎగా ఎన్నుకోండి.. ఎంఎల్‌సిగా ఉండే ఎంతో చేశారు. ఎంఎల్‌ఎగా మీరు గెలిపిస్తే నా క్యాబినెట్‌లో మంత్రిని చేస్తా..' అని ఆయన అన్నారు. తద్వారా కుప్పంకు మరింత అభివృద్ధి, సంక్షేమం చేస్తానన్నారు. రంగురంగుల మానిఫెస్టోలు చూసి మోసపోవద్దని చెప్పారు.

సిఎంకు ఘన స్వాగతం

ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 11.05 గంటలకు రామకుప్పం మండలం రాజుపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డికి డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాజంపేట, చిత్తూరు ఎంపిలు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎన్‌.రెడ్డెప్ప, ఎంఎల్‌సిలు భరత్‌, సిపాయి సుబ్రమణ్యం, జలవనరుల శాఖ ప్రిన్సిపల్‌ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్‌, కలెక్టర్‌ ఎస్‌.షన్మోహన్‌, ఎస్‌పి జాషువా పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

ఓటు వేయడానికి ఆధార్‌ తప్పనిసరి కాదు : ఇసి స్పష్టీకరణ

న్యూఢిల్లీ : ఓటు వేయడానికి ఆధార్‌ కార్డు తప్పనిసరి కాదని ఎన్నికల కమిషన్‌ స్పష్టం చేసింది. ఆధార్‌ కార్డు లేదనే కారణంతో ఓటర్లను వారి ఓటు హక్కు వినియోగించుకోకుండా అడ్డుకోలేరని తృణమూల్‌ కాంగ్రెస్‌ ప్రతినిధి బృందానికి ఎన్నికల కమిషన్‌ సోమవారం హామీ ఇచ్చింది. ఓటర్‌ ఐడి కార్డు లేదా మరే గుర్తింపు పత్రాలనైనా చూపించి ఓటర్లు తమ ఓటు వేసుకోవచ్చని తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో అనేక ఆధార్‌ కార్డులు అమల్లో లేకపోవడం పట్ల టిఎంసి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్లతో భేటీ అనంతరం ప్రతినిధి బృందం విలేకర్లతో మాట్లాడింది. రాష్ట్రంలో వేలాదిమంది ప్రజల ఆధార్‌ కార్డులు పనిచేయకపోవడమో లేదా తొలగించడమో జరిగిరరందని, ఆ నేపథ్యంలోనే తాము కమిషన్‌ను కలిశామని, వారు హామీ ఇచ్చారని రాజ్యసభ నేత సుఖేందు శేఖర్‌ రే చెప్పారు. ఆర్థికంగా సున్నితమైన అంశాల పరిశీలనకు జిల్లా నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ నిర్ణయించిందన్నారు. ఈ కమిటీలో రాష్ట్ర, కేంద్ర సంస్థల సభ్యులు వుంటారు. పోలీసులు, ఐటి, ఎక్సైజ్‌, జిఎస్‌టి, ఇడి అధికారులు కూడా సభ్యులుగా వుంటారు.

సందేశ్‌ఖలి కేసులో షాజహాన్‌ అరెస్టుపై స్టే లేదు

- వెంటనే అదుపులోకి తీసుకోండి
- కలకత్తా హైకోర్టు ఆదేశాలు
- వారంరోజుల్లో అరెస్టు చేస్తామన్న తృణమూల్‌

కోల్‌కతా : సందేశ్‌ఖలిలో తృణమూల్‌ కాంగ్రెస్‌ నేత షేక్‌ షాజహాన్‌ అరెస్టుపై ఎలాంటి స్టే లేదని, వెంటనే అరెస్టు చేయాలని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. షాజహాన్‌, ఇతర నేతలు లైంగిక వేధింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని వచ్చిన ఆరోపణలను కలకత్తా కోర్టు తనకు తానుగా పరిగణనలోకి తీసుకుంది. పరారీలో వున్న టిఎంసి నేత, ఉత్తర 24 పరగణాల జిల్లా పరిషత్‌కి చెందిన షేక్‌ షాజహాన్‌ అరెస్టుపై ఎలాంటి స్టే లేదని ప్రధాన న్యాయమూర్తి టి.ఎస్‌,శివజ్ఞానం నాయకత్వంలోని డివిజన్‌ బెంచ్‌ స్పష్టం చేసింది. 'నాలుగేళ్ల క్రితమే ఫిర్యాదులు వచ్చాయి. ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు. వెంటనే అరెస్టు చేయండి' అని బెంచ్‌ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో పబ్లిక్‌ నోటీసు ఇవ్వండని పేర్కొంది. షాజహాన్‌ అరెస్టుపై ఎలాంటి స్టే లేదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో వారం రోజుల్లో అరెస్టు చేస్తామని తృణమూల్‌ కాంగ్రెస్‌ పార్టీ ప్రతినిధి కునాల్‌ ఘోష్‌ సోషల్‌ మీడియాలో తెలిపారు. ఆయనను అరెస్టు చేయడంపై స్టే వుండడంతో పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారంటూ పార్టీ నేత అభిషేక్‌ బెనర్జీ ఇంతకుముందు తెలపడంతో, కోర్టు ఈ మేరకు ఆదేశించింది. హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని బెంగాల్‌ గవర్నర్‌ సివి ఆనందబోస్‌ సమర్ధించారు. ముఖ్యమైన నిర్ణయాన్ని న్యాయస్థానం తీసుకుందన్నారు. ఎన్నికైన ప్రభుత్వం చట్టపరిధిలో చర్యలు తీసుకుంటుందా లేదా అని చూడడమే గవర్నర్‌ విధి అని, అప్పటివరకు గవర్నర్‌ జోక్యం చేసుకోరాదని వ్యాఖ్యానించారు.

పోలీసుల ఆశ్రయంలో షాజహాన్‌ : సిపిఎం

షాజహాన్‌ పూర్తిగా రాష్ట్ర పోలీసుల ఆశ్రయంలో వున్నారని సిపిఎం ఎంపి వికాస రంజన్‌ భట్టాచార్య విమర్శించారు. సందేశ్‌ఖలిలో తృణమూల్‌ నేతల ఇళ్ల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. నేతల చర్యలపై ఆగ్రహావేశాలతో వున్న ప్రజలు ఇళ్లపై రాళ్లు వేస్తుండడంతో ఈ చర్యలు తీసుకున్నారు. బెర్మాజర్‌కి చెందిన టిఎంసి నేత శంకర్‌ సర్దార్‌ ఇంటిపై సోమవారం ఉదయం గ్రామస్తులు దాడి చేశారు. మంత్రులకు సన్నిహితంగా వుండే సర్దార్‌ తమను తరచూ అడ్డగిస్తూ, బెదిరిస్తున్నాడని వారు ఆరోపించారు. స్థానికంగా బలమున్న మరో నేత అజిత్‌ మెయితీ ఇంటిపై ఆదివారం గ్రామస్తులు దాడి చేశారు. దాంతో భయపడిన మెయితీ పారిపోయి ఒక వలంటీర్‌ ఇంట్లో తల దాచుకున్నాడు. పోలీసులు అక్కడకు వెళ్లి ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

ఐఎన్‌ఎల్‌డి చీఫ్‌ హత్యపై సిబిఐ దర్యాప్తు

- అసెంబ్లీకి హర్యానా హోం మంత్రి హామీ

చండీఘడ్‌ : ఇండియన్‌ నేషనల్‌ లోక్‌దళ్‌ (ఐఎన్‌ఎల్‌డి) రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నాఫె సింగ్‌ రథీ హత్యపై సిబిఐ దర్యాప్తు జరుపుతుందని హర్యానా హోం మంత్రి అనీల్‌ విజ్‌ అసెంబ్లీకి తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల యంత్రాంగం కుప్పకూలిందని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. సిబిఐ దర్యాప్తుతోనే సభ సంతృప్తి చెందుతుందంటే వెంటనే కేసును సిబిఐకి అప్పగిస్తామని సభ్యులకు హామీ ఇస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులపై కాంగ్రెస్‌ ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై ఆయన మాట్లాడారు. రథీ హత్యపై హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సిబిఐ దర్యాప్తు జరగాలని కాంగ్రెస్‌ డిమాండ్‌ చేస్తోంది. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే కాంగ్రెస్‌ సభ్యులు ఈ విషయాన్ని లేవదీశారు. ఆదివారం గుర్తు తెలియని దుండగులు ఆయన కారుపై బుల్లెట్ల వర్షం కురిపించడంతో రథీతో పాటూ మరో కార్యకర్త చనిపోయాడు. ఈ హత్యకు సంబంధించి బిజెపి మాజీ ఎంఎల్‌ఎ నరేష్‌ కౌశిక్‌తో సహా 12మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సక్రమంగా పోలీసు దర్యాప్తు సాగుతుందని మంత్రి విజ్‌ చెప్పారు. ఈ కేసులో అనేక కోణాలు ఇమిడివున్నందున సిబిఐ దర్యాప్తు కావాలని ప్రతిపక్ష నేత భూపిందర్‌ సింగ్‌ హుడా డిమాండ్‌ చేయగా, హోం మంత్రి అంగీకరించారు.

బిబిసి గాజా కవరేజిని నిరసిస్తూ
లండన్‌లో వేలాదిమంది ప్రదర్శన

లండన్‌లో బిబిసి కార్యాలయం ఎదుట నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న పాలస్తీనా అనుకూల కార్యకర్తలు

లండన్‌ : సాల్ఫోర్డ్‌లోని బిబిసి ప్రధాన కార్యాలయం వెలుపల వేలాదిమంది పాలస్తీనా కార్యకర్తలు ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరుతూ పెద్దయెత్తున సాగుతున్న ఆందోళనలను, గాజాలో ఇజ్రాయిల్‌ సాగిస్తున్న యుద్ధానికి సంబంధించిని వాస్తవాలను కవర్‌ చేయకుండా బిబిసి అనుసరిస్తున్న సాచివేత ధోరణిని వారు ఖండించారు.

చారిటీ క్రియేటివ్‌ కైండ్‌నెస్‌ అనే సంస్థ నిర్వహించిన ఈ నిరసనకు వందలాది మంది చిన్నారులు నేతృత్వం వహించారు. గాజా శిథిలాల్లో వున్నవి ఇవే అంటూ వారు బొమ్మలు, బట్టలు, చెప్పులు కార్యాలయం బయట విడిచిపెట్టారు. 12వేల మందికి పైగా చిన్నారులు మరణించినా సరిగా వార్తలు ఇవ్వడం లేదని, మృతుల సంఖ్య తక్కువ చేసి చెబుతున్నారని బిబిసిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలస్తీనీయులకు సంఘీభావంగా వారు గాలిపటాలు ఎగురవేశారు. గాజాకు చెందిన పాలస్తీనియన్లు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ మారణకాండలో చనిపోయిన తమ కుటుంబ సభ్యుల ఫోటోలను ప్రదర్శించారు. మాంచెస్టర్‌ చిన్నారులు పాలస్తీనా చిన్నారులకు ఒక ఆశావాహ దృక్పథంతో కూడిన సందేశాన్ని పంపారని గ్రేటర్‌ మాంచెస్టర్‌ ఫ్రెండ్స్‌ ఆఫ్‌ పాలస్తీనా అధ్యక్షుడు నోర్మా టర్నర్‌ ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ చెప్పారు. పాలస్తీనియన్ల తర్వాతి తరం వుండకూడదనే లక్ష్యంతోనే ఇజ్రాయిల్‌ ఉద్దేశ్యపూర్వకంగా చిన్నారులను లక్ష్యంగా చేసుకుంటోందని అన్నారు. ఈ చనిపోయిన వారే ఇజ్రాయిలీలో లేదా బ్రిటీషర్లో అయితే మానవాళిపై జరుగుతున్న అత్యంత ఆటవికమైన అకృత్యాలుగా మనం రిపోర్ట్‌ చేసి వుండేవారమని మాంచెస్టర్‌ పాలస్తీనా యాక్షన్‌కి చెందిన నిక్‌ బీస్లే విమర్శించారు.

పాలస్తీనా ప్రధాని రాజీనామా!

వెస్ట్‌బ్యాంక్‌: గాజాలో ఇజ్రాయిల్‌ మారణకాండ, ఆక్రమిత వెస్ట్‌ బ్యాంక్‌లో హింస పెరిగిన నేపథ్యంలో పాలస్తీనా ప్రధాని మహ్మద్‌ షతాయ్‌ తన పదవికి రాజీనామా చేశారు. ఆక్రమిత వెస్ట్‌ బ్యాంక్‌లోని ప్రాంతం పాలస్తీనా అథారిటీ పాలన కింద ఉన్నది. హతాయ్‌ తన రాజీనామా లేఖను పాలస్తీనా అథారిటీ (పిఎ) అధ్యక్షుడు మహ్మద్‌ అబ్బాస్‌కు సోమవారం అందచేశారు. పాలస్తీనీయుల మధ్య ఐక్యతను విస్తరించడం గాజాలో పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కొత్త ప్రభుత్వం, రాజకీయ పొందికలు ఏర్పడాల్సిన అవసరం వుందని షతాయ్‌ పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీ (పిఎ)ని పునర్వ్యవస్థీకరించాలని, యుద్ధం అనంతరం పాలస్తీనాను పాలించగల రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేయడంపై కసరత్తు చేయాలంటూ అమెరికా అబ్బాస్‌పై ఒత్తిడిని పెంచుతున్న నేపథ్యంలో షతాయ్‌ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

గాజాలో మారణకాండకు నిరసనగా అమెరికన్‌ సైనికుడు ఆత్మహత్యా యత్నం

వాషింగ్టన్‌: గాజాలోచిన్నారులు, మహిళలు అన్న విచక్షణ లేకుండా ఇజ్రాయిల్‌ సాగిస్తున్న మారణకాండపై తీవ్ర మనస్తాపానికి గురైన ఓ అమెరికన్‌ సైనికుడు ఆదివారం వాషింగ్టన్‌ లోని ఇజ్రాయెల్‌ రాయబార కార్యాలయం ఎదుట వంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించాడు. టెక్సాస్‌లో యాక్టివ్‌–డ్యూటీ ఎయిర్‌ ఫోర్స్‌ అధికారిగా . లింక్డ్‌ఇన్‌ ఖాతాను బట్టి నిర్ధారించారు. ఈ ఆత్మహత్య సంఘటన ప్రత్యక్ష ప్రసారమైంది. "నేను ఇకపై గాజాలో నరమేధంలో పాల్గొనను. గాజాలో ఇజ్రాయిల్‌ సాగిస్తున్న మారణకాండపై తీవ్ర నిరసనకు దిగబోతున్నాను,ఇప్పటికైనా పాలస్తీనాను విముక్తి చేయండి!" అంటూ బిగ్గరగా అరిచాడు, ఆ తరువాత తనకు తాను నిప్పంటించుకున్నాడు. సమీపంలో ఉన్న అధికారులు మూడు ఫైరింజన్లతో అతని శరీరంపై మంటలను ఆర్పి, ఆ వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. .

పాక్‌ పంజాబ్‌ తొలి మహిళా సిఎంగా మరియం నవాజ్‌

పంజాబ్‌ (పాకిస్తాన్‌) : పాకిస్తాన్‌లోని పంజాబ్‌ రాష్ట్రానికి తొలి మహిళ ాముఖ్యమంత్రిగా పాకిస్తాన్‌ ముస్లిం లీగ్‌ – నవాజ్‌ (పిఎంఎల్‌–ఎన్‌) పార్టీ నాయకురాలు మరియమ్‌ నవాజ్‌ సోమవారం పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఆమె మాజీ ప్రధాని నవాజ్‌ షరీఫ్‌ కుమార్తె. ఆ పార్టీ ఉపాధ్యక్షురాలు కూడా. పిటిఐ మద్దతుతో గెలిచి, ఎస్‌ఐసి లో విలీనమైన ఇండిపెండెంట్లు ఈ ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించారు. ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో 800 ఓట్ల తేడాతో మరియం ఓడిపోయారు. 'ఓడిపోయిన అభ్యర్థి సిఎం అయ్యారంటూ పిటిఐ–ఎస్‌ఐసి సభ్యులు విమర్శించారు. 2012లో మరియం రాజకీయ రంగ ప్రవేశం చేశారు.

అవుట్‌సోర్సింగ్‌, కాంట్రాక్ట్‌ కార్మికులకు వేతనాల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

జీయర్‌స్వామి అనుమతితో ద్వారపాలకులు జయవిజయలకు బంగారు తాపడం చేయనున్నామని, రూ.నాలుగు కోట్లతో మంగళసూత్రల తయారీకి నాలుగు ప్రముఖ బంగారు వ్యాపార సంస్థలకు టెండర్లకు అప్పగించనున్నామని చెప్పారు. పాదిరేడులోని ఉద్యోగుల ఇంటి స్థలాల లేఅవుట్‌ అభివృద్ధికి రూ.8.16 కోట్లు తుడాకు చెల్లిస్తామన్నారు. రూ.3.15 కోట్లతో తిరుమల లో పలుచోట్ల కొత్త మోటార్‌ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తిరుమలలో ఎఫ్‌ఎంఎస్‌ సేవలకు మరో మూడేళ్లు పొడిగించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఎ పెంచుతామని, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి స్విమ్స్‌లో ఉచిత వైద్యం అందిస్తామని, కాంట్రాక్టు, అవుట్‌ సోర్సింగ్‌ ఉద్యోగులకు క్యాంటీన్‌లో రూ.పదికే భోజనం అందిస్తామని చెప్పారు.

దక్షిణ కొరియాలో జూనియర్‌ డాక్టర్ల సమ్మె ఉధృతం

సియోల్‌లో అధ్యక్ష భవనం ఎదుట జూనియర్‌ డాక్టర్ల ఆందోళన

సియోల్‌. ప్రభుత్వ వైద్య విధానానికి వ్యతిరేకంగా దక్షిణ కొరియాలో గత కొన్ని రోజులుగా సాగుతున్న జూనియర్‌ డాక్టర్ల సమ్మె మరింత ఉధృత రూపం దాల్చింది. సమ్మెను విరమించి వెంటనే విధుల్లో చేరాలని, లేకుంటే మూడేళ్ల జైలు శిక్ష, మూడు కోట్ల వోన్‌లు (18వేల పౌన్లు) జరిమానా విధించాల్సి వస్తుందని ప్రభుత్వం బెదిరించింది. అయితే ఈ బెదిరింపులను లెక్క చేయకుండా ప్రభుత్వం తన విధానాన్ని వెనక్కి తీసుకునేంతవరకు తమ పోరాటం ఆగదని జూనియర్‌ డాక్టర్లు తేల్చి చెప్పారు. 13వేల మంది సమ్మెలో ఉండగా, మరో 8వేల మంది ఉద్యోగాలకు దూరంగా ఉన్నారు. లక్షా నలభై వేల మంది డాక్టర్లతో కూడిన కొరియా మెడికల్‌ అసోసియేషన్‌ జూనియర్‌ డాక్టర్ల సమ్మెకు మద్దతు ప్రకటించింది. అయితే, సమ్మెలోకి ఇంకా దిగలేదు. జూనియర్‌ డాక్టర్ల సమ్మెతో దేశ వ్యాపితంగా వైద్య సేవలు స్తంభించాయి. వేలాది ఆపరేషన్లు నిలిచిపోయాయి. వైద్యుల కొరత తీవ్రంగా ఉండడంతో వేతనాలు ఎక్కువ డిమాండ్‌ చేస్తున్నారంటూ ప్రభుత్వం ఎక్కువ మంది వైద్య విద్యార్థులను రిక్రూట్‌ చేసుకోవాలని యోచిస్తోంది. మెడికల్‌ కాలేజీలకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా, అవసరమైన నిధులు కేటాయించకుండా ప్రభుత్వం సీట్లు పెంచడం వల్ల వైద్య విద్యలో నాణ్యత పడిపోతుందని జూనియర్‌ డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ వైద్య విద్య విధానం లోపభూయిష్టంగా ఉందని, దీనిని మార్చాలని వారు కోరుతున్నారు.

జగన్‌ దోచుకు తిన్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తున్నా జగన్‌ మాట్లాడటం లేదని విమర్శించారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్‌ కట్టుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డి రూ.2లక్షలతో పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వలేకపోయారని విమర్శించారు. జగన్‌ ప్రభుత్వం ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్‌ ఛార్జీలను పెంచిందని విమర్శించారు. జగన్‌ రాజకీయాల్లో ఉండటానికి అర్హుడు కాదన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్‌ ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని, చెత్త పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఇసుక దోపిడీని అరికడతామని, మద్యం ధరలను నియంత్రిస్తామని చెప్పారు మత్స్యకారులపై అధ్యయనం చేసి వారి సంక్షేమం కోసం ఒక డిక్లరేషన్‌ ప్రకటిస్తామని చెప్పారు. బిసిల రక్షణ కోసం చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌ నాయుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్‌, శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండ లక్ష్మీదేవి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్‌ పాల్గొన్నారు.

మీ కోసం

బిర్యానీ వండేటప్పుడు ఒక నిమ్మకాయరసం పిండితే అన్నం గడ్డలుగా కాకుండా పొడిపొడిగా ఉంటుంది.

జీవన సౌరభం

వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు. కొత్త ప్రేరణకు పునాది కావాలి.

చంద్రశేఖర్ ఆజాద్

పిల్లలూ, ఈ రోజు మనం స్వాతంత్ర్య పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ గురించి తెలుసుకుందామా!

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అశువులు బాసిన ఎందరో ఉద్యమకారుల్లో ఆజాద్ ఒకరు. పండిత్ సీతారాం తివారి, అగరాణీదేవి దంపతులకు 1906 జులై 23న ఆజాద్ జన్మించారు. ఆజాద్ పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారాం తివారీ. తమ కొడుకును సంస్కృతంలో పెద్ద పండితుణ్ణి చేయడానికి తల్లిదండ్రులు ఆజాద్‌ని కాశీకి పంపించారు. అదే సమయంలో స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన సహాయ నిరాకరణోద్యమం విస్తృతంగా దేశ నలుమూలలకు వ్యాపించింది. ఆ సమయంలోనే తాను కూడా భారత స్వాతంత్ర్యం కోసం ఏదో ఒకటి చేయాలని ఆజాద్ నిర్ణయించుకున్నాడు. అప్పుడతని వయస్సు పదిహేనేళ్ళు!

తాను చదువుతున్న సంస్కృత పాఠశాలముందే ధర్నా చేశాడు. పోలీసులు వచ్చి పట్టుకెళ్ళి న్యాయస్థానంలో నిలబెట్టారు. న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు చంద్రశేఖర్ చెప్పిన సమాధానాలు అతనిలో స్వాతంత్ర్య కాంక్షను ప్రతిబింబిస్తాయి. 'నీపేరేంట'ని అడిగినప్పుడు 'ఆజాద్' అని, తండ్రి పేరడిగితే 'స్వాతంత్రం' అని, 'మీ ఇల్లెక్కడ?' అని అడిగితే 'జైలు' అని సమాధానాలు చెప్పాడు. అప్పుడు న్యాయమూర్తి ఆజాద్‌కి 15 రోజులు జైలుశిక్ష, 15 కొరడా దెబ్బల శిక్ష విధించారు. అప్పటి నుంచే చంద్రశేఖర్‌ని ఆజాద్‌గా పిలవడం మొదలుపెట్టారు.

1925 ఆగస్టు 9న కకోరి అనే ఊరు వద్ద ప్రభుత్వ ధనం వున్న రైలును ఆపి దోపిడీ చేశారు. దోపిడీలో పాల్గొన్న విప్లవకారులంతా పోలీసుల చేతికి చిక్కితే, చంద్రశేఖర్ అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఓర్చా అరణ్యంలో కుటీరం నిర్మించుకుని మరిశంకర బ్రహ్మచారి అనే సాధువుగా మారాడు. తరువాతి కాలంలో బ్రిటీష్ ప్రభుత్వంపై చేసిన అనేక ప్రణాళికలకు ఆ కుటీరమే స్థావరం అయింది.

1928 సెప్టెంబరులో భగత్ సింగ్, సుఖ్‌దేవ్ మొదలగు వారితో కలిసి ఆజాద్ 'హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించారు. సంస్థ తరపున ఎన్నో కార్యక్రమాలు చేశారు. అయితే పార్లమెంటు దాడి కేసులో భగత్‌సింగ్, అతని మిత్రులకు బ్రిటీష్ ప్రభుత్వం ఉరిశిక్ష వేయడం ఆజాద్‌ని తీవ్రంగా కలచివేసింది. వారిని విడిపించాలని ఎన్నో ప్రయత్నాలు చేశాడు. ఈ నేపథ్యంలో ఆల్ఫ్రెడ్ పార్కులో విప్లవ మిత్రులతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యాడు. చాటుగా దాగిన పోలీసు బృందాలు ఆజాద్‌ని చుట్టుముట్టాయి. ఆజాద్ తన రివాల్వరుతో వారిని నిలవరిస్తూనే ఉన్నాడు. చివరిగా తన తుపాకీలో ఇంకో తూటానే మిగిలి ఉంది. అది మరొకని ప్రాణం మాత్రమే తీయగలదు. ఆ తర్వాత తాను పట్టుబడటం ఖాయం అని తెలిసిపోయిన ఆజాద్, ఆ రివాల్వర్‌తో తన ప్రాణాలు తీసుకున్నాడు. అలా భగత్ సింగ్ కంటే ముందే 1931 ఫిబ్రవరి 27న ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాశాడు.

నేను గీసిన బొమ్మ

రాయిపిల్లి చిన్నారావు, 5వ తరగతి, ఎంపిపి స్కూలు, పురోహితుని వలస, సాలూరు, మన్యం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

స్నేహంగా.. సాయంగా ...

ఉదయం లేచింది మొదలు రాత్రి పొద్దుపోయే వరకు ఉరుకుల పరుగుల జీవితమే అందరిదీ. క్షణం తీరిక ఉండదు. ఇంట్లో వాళ్లతో పట్టుమని పది నిమిషాలు మాట్లాడడమే కరువైంది. ఇక ఇరుగు పొరుగు సంగతి సరేసరి. అపార్ట్‌మెంట్ల వాసులు అయితే వారానికో, నెలకో సమావేశాల్లో మాట్లాడుకోవడమే. పక్క పక్కనే ఉంటున్నా, వారి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఈ పద్ధతి అసలు మంచిదికాదు. ఇరుగు పొరుగువారితో మంచి సంబంధాన్ని కలిగివుండడం చాలా ముఖ్యం. వారితో ఆరోగ్యకరమైన సంబంధాలు ఉండడం వల్ల ఏ ఆపదలోనైనా సన్నిహిత వ్యక్తులున్నారన్న భరోసా ఉంటుంది. దూరంగా ఉన్న స్నేహితులు, బంధువుల కంటే పొరుగువారు ఎక్కువ ఉపయోగకరంగా, సహాయకారిగా ఉంటారు. అత్యవసర, ఆపద, సమస్యాత్మక పరిస్థితుల్లో పొరుగువారే మొదటి రక్షణ.

సరదాగా కబుర్లు

అందరూ మంచి పొరుగువారినే కోరుకుంటారు. అందుకే ఖాళీ సమయాల్లో కలుసుకొని సరదాగా కబుర్లు చెప్పుకోవాలి. మంచీచెడూ మాట్లాడుకోవాలి. అలవాట్లు, అభిరుచులు పంచుకోవాలి. వ్యక్తిగత సమస్యలనూ పంచుకోవచ్చు, పరిష్కరించుకోవచ్చు. పిల్లలు, పెద్దలతో కలిసి ఇరు కుటుంబాలు పార్కులు, సినిమాలకు వెళ్లొచ్చు. పిక్‌నిక్‌లు, టూర్లు, సెలవుల్లో ప్రత్యేక ప్రోగ్రామ్‌లు ప్లాన్ చేసుకోవచ్చు.

గౌరవంగా ఉండాలి

ఇరుగు పొరుగు ఒకరికొకరు గౌరవంగా ఉంటేనే సంబంధాలు బలపడతాయి. పొరుగు వారికి ఇబ్బంది కలిగించే చర్యలకు అసలు పాల్పడొద్దు. ఉదాహరణకు పెద్దగా కేకలు వేయడం, మ్యూజిక్ సిస్టమ్, టీవీ సౌండ్ బిగ్గరగా పెంచడం, విచ్చలవిడిగా చెత్త పారేయడం వంటివి చేయకండి. వారింటికి వెళ్లినప్పుడు గంటల తరబడి విసుగొచ్చేలా మాట్లాడుతూనే ఉండకండి. అసందర్భ, అనవసర సలహాలూ ఇవ్వకండి. ఇవన్నీ వారికి అసౌకర్యంగా ఉండొచ్చు. పిల్లల్ని తీసుకెళ్లినప్పుడు, ముఖ్యంగా అల్లరి పిల్లలైతే జాగ్రత్తగా ఉండాలి. వారి షెడ్యూలు తెలుసుకొని ఆరోగ్యకరమైన సరిహద్దులను ఏర్పరచుకోవాలి.

వేడుకలకు ఆహ్వానించండి

పుట్టినరోజులు, పండగలు, ప్రత్యేక సంప్రదాయాలు, ఇతర కుటుంబ సందర్భాల్లో పొరుగువారిని తప్పక ఆహ్వానించండి. ఇలాంటి సమయాల్లో పొరుగువారితో మీకూ, పిల్లలకూ, బంధువులకూ మంచి కమ్యునికేషన్ ఏర్పడుతుంది. మంచి సంభాషణలు జరుగుతాయి. మీ ఇంట్లో జరగబోయే ఫంక్షన్ ముందస్తు ఏర్పాట్లలోనూ వారి సాయాన్ని తీసుకోండి. పిండివంటలు, పచ్చళ్లు పెట్టే సందర్భాల్లోనూ పిలిచి, వారి సాయం, సలహాలు తీసుకోవచ్చు.

పరిచయం

కొత్త పరిసరాలకు మారినప్పుడు లేదా మీ పక్కింట్లోకి కొత్తవారు వచ్చినప్పుడు ముందుగా వారిని పరిచయం చేసుకోవడం బలమైన బంధం ఏర్పడడానికి మొదటి అడుగు అవుతుంది. ఆ సమయంలో వారికి ఏదైనా బహుమతి లేదా ఏదైనా మీరు చేసిన వంటకం ఇస్తూ మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవచ్చు. ఇల్లు సర్దుకునే సమయంలో కాఫీ, టీ వంటివి తీసుకెళ్లి ఇవ్వొచ్చు. పరస్పర వివరాలను షేర్ చేసుకోవచ్చు. పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులను పరిచయం చేయొచ్చు. పొరుగువారు ఆ ప్రాంతానికి కొత్తవారైతే, ఊరి ప్రత్యేకతను వివరించొచ్చు.

పరస్పర సహకారం

పక్కింటి వారు ఊరెళ్లినప్పుడు మొక్కలకు నీళ్లు పోయడం, వారి పెంపుడు జంతువులను జాగ్రత్తగా చూసుకోవడం, బయటకు వెళ్లి రావడం ఆలస్యమైతే వారి పిల్లలకు ఏవైనా టిఫిన్, స్నాక్స్ ఇవ్వడం, పేరెంట్స్ వచ్చే వరకు మీ పిల్లలతో పాటు చదివించడం, ఆడించడం చేయొచ్చు. వృద్ధులుంటే వారిని తరచూ పలకరించడం, వారి అవసరాలు తెలుసుకోవడం చేయాలి. ఎంత అవసరంలో ఉన్నా కొంతమంది ఎదుటివారి సహాయం అడగానికి మొహమాటపడతారు. వారి ఇబ్బందులను గ్రహించి మీరే చనువు తీసుకోవచ్చు. ఆస్పత్రి, బ్యాంకు, సరుకులు, బట్టలు వంటి ఇతర అవసరాల్లోనూ పరస్పర సహకారం మంచిది. అయితే ఎందులోనూ అతి చూపకండి.

నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

పొరుగు వారి వద్ద ఏదైనా అప్పు తీసుకుంటే నిర్ణీత సమయంలో తిరిగివ్వాలని గుర్తుంచుకోవాలి. డబ్బుల విషయంలో తేడా రాకుండా చూసుకోవాలి. తీసుకున్న వస్తువులను మీ అవసరం తీరాక వెంటనే ఇచ్చేయాలి. పొరపాటున వారి వస్తువులను పాడుచేస్తే బాగు చేసి ఇవ్వాలి. లేదా కొత్తవి తెచ్చివ్వాలి.

అభిప్రాయబేధాలొచ్చినప్పుడు

పొరుగువారితో ఏదైనా సమస్య తలెత్తితే పరిష్కరించుకునే దిశగా ప్రయత్నించాలి. ఆ విషయాన్ని తరచూ ఇతరులతో చెప్పడం వల్ల వారికి మీపట్ల ఉండే గౌరవం పూర్తిగా పోతుంది. చిన్న చిన్న సమస్యలనూ కంప్లెయింట్ ఇచ్చే స్థాయికి తీసుకెళ్లకూడదు. సమస్య ఏదైనా ముందుగా వారితో సామరస్యంగా మాట్లాడండి. ఇతరుల చెప్పుడు మాటలు నమ్మి వారి పట్ల మీకుండే అభిప్రాయాన్ని మార్చుకోకండి. సహృదయంతో ఉండడానికి ప్రయత్నించండి. వారు ఎదురుపడితే సింపుల్‌గా హాయ్ చెప్పడం, చిరునవ్వు నవ్వడం చేస్తూ వుంటే మళ్లీ సంబంధాలు బలపడతాయి.

ఆత్మీయులుగా ...

వారికి ఏవైనా సమస్యలున్నప్పుడు తప్పక సహాయం అందించాలి. అనారోగ్యంతో ఉంటే మన వీలును బట్టి టిఫిన్లు, భోజనం ఇవ్వాలి. గెస్టులు వచ్చినప్పుడు, ముఖ్యమైన పనుల్లో బిజీగా ఉన్నప్పుడు వారికి వంటలో సాయం చేయొచ్చు. వారికి వీలు కానప్పుడు, సమయానికి అందుబాటులో లేనప్పుడు వారి పిల్లలను డ్రాపింగ్, పికపింగ్ చేసుకోవచ్చు. ఇలాంటి చర్యలు పొరుగువారిని మీకు మరింత దగ్గర చేస్తాయి.

జనరల్ కేటగిరిలో టీచర్ పోస్టుల భర్తీపై పిల్

ప్రజాశక్తి-అమరావతి

గిరిజన ప్రాంతాల్లో భర్తీ చేయాల్సిన 517 ఉపాధ్యాయ పోస్టులను జనరల్ కేటగిరిలో చేర్చడాన్ని తప్పుపడుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ విచారణ చేపట్టారు. గిరిజన గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ భర్తీ నిబంధనల బైలాను అందజేయాలని ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను బుధవారానికి వాయిదా వేశారు. ఐటిడిఎ పరిధిలోని గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేకంగా భర్తీ చేయాలని, ఈ అధికారం ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్‌కే ఉంటుందని, ప్రభుత్వం డిఎస్‌సి ద్వారా చేయడం చట్ట వ్యతిరేకమంటూ టి విజయ్ కుమార్ సహా పది మంది పిటిషన్ దాఖలు చేశారు.

ఇడి సమన్లకు స్పందించని కేజ్రీవాల్

న్యూఢిల్లీ : మద్యం కుంభకోణానికి సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) పంపిన సమన్లపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించలేదు. ఆయన సోమవారం ఇడి విచారణకు హాజరు కావాల్సి ఉండగా, ఏడోసారి హాజరు కాలేదు. ఈ వ్యవహారంపై వచ్చే నెల 16వ తేదీన ఢిల్లీ కోర్టులో విచారణ జరుగుతుందని, అప్పటి వరకూ ఇడి వేచి ఉండాల్సిందేనని ఆమ్ ఆద్మీ పార్టీ వ్యాఖ్యానించింది. మోడీ ప్రభుత్వం ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ ప్రతిపక్ష ఇండియా ఫోరమ్ నుంచి వైదొలిగే ప్రశ్నే లేదని స్పష్టం చేసింది. గత నవంబర్ నుండి తనకు ఇడి జారీ చేస్తున్న సమన్లపై ఢిల్లీ ముఖ్యమంత్రి మండిపడ్డారు. అవి చట్టవిరుద్ధమైనవని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సిసోడియాపై తప్పుడు కేసు : కేజ్రీవాల్

మద్యం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కేజ్రీవాల్, ఆప్ నేతలు సోమవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ . 'మా ప్రభుత్వంలో అత్యంత సమర్థుడైన విద్యా మంత్రిని గత సంవత్సరం ఇదే రోజు ఓ తప్పుడు కేసులో ఇరికించి కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ఆయనకు వ్యతిరేకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు' అని చెప్పారు.

పరువు నష్టం కేసులో కేజ్రీవాల్‌కు ఊరట

2018 మేలో యూట్యూబర్ ధ్రువ్ రాథీ రూపొందించినట్లు భావిస్తున్న వీడియోను రీట్వీట్ చేసిన కేసులో కేజ్రీవాల్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది.తదుపరి విచారణను మార్చి 11కి వాయిదా వేసింది.

100 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ క్లస్టర్లు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా యువతకు పెద్దయెత్తున ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ఎంఎస్ఎంఇ రంగంలో చేపట్టిన వివిధ అభిప్రాయాలపై సోమవారం సచివాలయంలో పరిశ్రమలశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఇ క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద రాష్ట్రంలో 100 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్లస్టన్లు (ఐడి) ఏర్పాటు చేయాలనేది లక్ష్యం కాగా.. ఇప్పటికే 57 క్లస్టర్లను గుర్తించగా, అందులో 8 క్లస్టర్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మయోజన పథకం రిజిస్ట్రేషన్ల విషయంలో కర్ణాటక తర్వాత రాష్ట్రం ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. మొదటి దశలో ఎంపికైన అనంతపురం, నెల్లూరు, తిరుపతి, పశ్చిమగోదావరి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో ఇప్పటికే 18 వేలమంది వరకూ వివిధ వృత్తుల్లో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోగా, మరో మూడు వేలమంది శిక్షణలో ఉన్నారన్నారు. ఎంఎస్ఎంఇ ద్వారా పలు ప్రాజెక్టులు చేపట్టడంతో యువతకు పెద్దయెత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సిఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ రంగంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు, వాటి ప్రగతి గురించి వివరించారు. కామన్ ఫెసిలిటీ సెంటర్లకు సంబంధించి మొత్తం 55 క్లస్టర్లను గుర్తించగా, ప్రస్తుతం ఏఏ దశల్లో ఉందనే విషయంతోపాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ క్లస్టర్లు వాటి స్టేజీల గురించి సిఎస్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎంఇ సిఇఒ సేదు మాధవన్, పరిశ్రమలశాఖ కమిషనరు సిహెచ్ రాజేశ్వరరెడ్డి, ఎపిఐఐసి ఎమ్‌డి ప్రవీణ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

వసంత రాకను వ్యతిరేకిస్తూ ఉమా బల ప్రదర్శన

ప్రజాశక్తి-మైలవరం (ఎన్‌టిఆర్ జిల్లా)

మైలవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దేవినేని ఉమా

మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు టిడిపిలో చేరకముందే ఆ క్యాడర్ నుండి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. టిడిపి కార్యకర్త చనిపోతే వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు సోమవారం మైలవరం ప్రభుత్వాస్పత్రికి మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వెళ్లారు. మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మైలవరం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం మండలాలకు చెందిన వంద మందికి పైగా నాయకులతో ఆస్పత్రి నుండి మైలవరం పొందుగల రోడ్డులోని మృతుని ఇంటికి వెళ్లారు. అనంతరం పంచాయతీ సెంటర్లో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో దేవినేని ఉమా నాయకత్వం వర్ధిల్లాలి, వసంత డౌన్ డౌన్ అంటూ టిడిపి శ్రేణులు గట్టిగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వసంత తమపై తప్పుడు కేసు లు పెట్టారని, ఇప్పుడొచ్చి తమ నెత్తి మీద కూర్చుంటానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే టిడిపి అభ్యర్థుల మొదటి విడత జాబితాలో దేవినేని ఉమా పేరు లేదు. అసంతృ ప్తులను చంద్రబాబు ఈ నెల 25న తాడేపల్లికి పిలిపించుకొని మాట్లాడిన నేపథ్యం లో దేవినేని ఉమాను బుజ్జగించినట్లు ప్రచారం జరిగింది. అయితే ఉమాను పక్కనపెట్టి మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌కు మైలవరం టికెట్ కేటాయి స్తు న్నట్లు టిడిపి అధిష్టానం హామీ ఇచ్చిందని వసంత వర్గీయులు చెబుతున్నారు.

నూతన ప్రజాతంత్ర విప్లవాలను విజయవంతం చేయాలి

- అరవింద సిన్హా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కార్మిక, కర్షక ఐక్యతతో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేస్తే తప్ప విముక్తి లేదని సిపిఐఎంల్ కేంద్ర కమిటీ సభ్యులు అరవింద సిన్హా పేర్కొన్నారు. నేటికీ సామ్రాజ్యవాద యుద్ధాలు ముగిసిపోలేదని, పాలస్తీనా, ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధాలే మన కళ్లముందు రుజువన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని లెనిన్ విగ్రహం ముందు పార్కులో సోమవారం లెనిన్‌కు నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి గుర్రం విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అరవింద సిన్హా మాట్లాడుతూ.. ముగ్గురు నాయకుల తదనంతరం జారు చక్రవర్తులను కూలదోసి ప్రపంచంలో తొలిసారి కార్మికవర్గ రాజ్యమైన సోవియట్ యూనియన్‌ను లెనిన్ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ నుంచి వచ్చిన పికె షాహి, సింహాద్రి ఝాన్సీ పాల్గొన్నారు.

టెస్టుల్లో భారత్ జైత్రయాత్ర

- వరుసగా 17వ సిరీస్ కైవసం
- నాల్గో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపు

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ధృవ్ జురెల్

రాంచీ: సొంతగడ్డపై తమకు తిరుగలేదని భారత జట్టు మరోసారి చాటింది. రాంచీలో జరిగిన నాలుగో టెస్టులో రోహిత్ సేన అద్భుత విజయం సాధించింది. హ్యాట్రిక్ విజయంతో టీమిండియా టెస్టు సిరీస్ కైవసం చేసుకుంది. దాంతో, స్వదేశంలో రికార్డు స్థాయిలో 17వ టెస్టు సిరీస్ ఖాతాలో వేసుకుంది. స్వదేశంలో భారత జట్టు 2012లో ఇంగ్లండ్‌పై టెస్టు సిరీస్ కోల్పోయింది. అలెస్టర్ కుక్ సారథ్యంలోని ఇంగ్లండ్ 2-1తో సిరీస్ వశం చేసుకుంది. ఆ తర్వాత ఒక్క మ్యాచ్‌ను కూడా భారత జట్టు డ్రా చేసుకోలేదు. అన్ని సిరీస్‌లలో జయకేతనం ఎగురవేసింది.

బజ్ బాల్ ఆటతో ప్రత్యర్థులను వణికించిన ఇంగ్లండ్‌కు రాంచీలో భారత జట్టు తొలి సిరీస్ ఓటమిని రుచి చూపించింది. టర్నింగ్ పిచ్‌పై యువ ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్(52నాటౌట్), ధృవ్ జురెల్(39నాటౌట్)లు స్టోక్స్ సేనకు పరీక్ష పెట్టారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ కీలక ఇన్నింగ్స్ ఆడడంతో 192 పరుగుల ఛేదనలో 5 వికెట్ల తేడాతో భారత్ విజయ ఢంకా మోగించింది. దీంతో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ వరుసగా మూడు మ్యాచుల్లో బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్‌కు చెక్ పెట్టింది. మ్యాచ్ గెలిచిన అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్ రాహుల్ ద్రవిడ్, జట్టు సభ్యులంతా సంబురాల్లో మునిగిపోయారు. వరుసగా మూడో విజయంతో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో టీమిండియా రెండో స్థానం పదిలం చేసుకుంది. ఇంగ్లండ్ నిర్దేశించిన 192 పరుగుల ఛేదనలో భారత్ ఒకదశలో 120కే సగం వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ స్పిన్ ద్వయం బషీర్, హర్ట్‌లీ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్కోర్ బోర్డు నెమ్మదించింది. ఆ తర్వాత శుభ్‌మన్-ధ్రువ్ జురెల్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఆరో వికెట్‌కు 72 పరుగులు జోడించి భారత్‌కు చిరస్మరణీయ విజయం అందించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ధృవ్ జురెల్‌కు లభించింది. దీంతో, మరో మ్యాచ్ ఉండగానే టీమిండియా 3-1తో సిరీస్ గెలిచింది. ఐదో టెస్టు మార్చి 7న ధర్మశాలలో జరగనుంది.

యువ క్రికెటర్లే గెలిపించారు: రోహిత్ శర్మ

ఇంగ్లండ్‌తో జరిగిన నాల్గో టెస్ట్ టీమిండియా గెలుపులో యువ క్రికెటర్ల పాత్ర కీలకమైందని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. నాల్గో టెస్ట్ గెలుపు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మూడోటెస్ట్‌లో అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటీధర్ గెలుపులో కీలకపాత్ర పోషిస్తే.. నాల్గో టెస్ట్‌లో ధృవ్ జురెల్ అద్భుతంగా ఆడాడని కొనియాడాడు. సిరీస్ గెలుపులో యువ క్రికెటర్ల పాత్ర మరువలేనిదని, దీంతో మరో టెస్ట్ మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవడం గర్వించదగ్గ విషయమన్నాడు.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 353, 145

భారత్ తొలి ఇన్నింగ్స్ 307

భారత్ రెండో ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి)ఫోక్స్ (బి)హర్ట్‌లీ 55, జైస్వాల్ (సి)ఆండర్సన్ (బి)రూట్ 37, శుభ్‌మన్ (నాటౌట్) 52, రజత్ పటీధర్ (సి)పోప్ (బి)బషీర్ 0, జడేజా (సి)బెయిర్‌స్టో (బి)బషీర్ 4, సర్ఫరాజ్ ఖాన్ (సి)పోప్ (బి)బషీర్ 0, జురెల్ (నాటౌట్) 39, అదనం 5, (61ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 192పరుగులు. వికెట్ల పతనం: 1/84, 2/99, 3/100, 4/120, 5/120 బౌలింగ్: రూట్ 7-0-26-1, హర్ట్‌లీ 25-2-70-1, బషీర్ 26-4-79-3, ఆండర్సన్ 3-1-12-0

పోలింగ్ బూత్‌ల వద్ద బ్రీత్ ఎనలైజర్లు

- హైకోర్టులో పిల్ దాఖలు
- రేపు విచారిస్తామన్న ధర్మాసనం

ప్రజాశక్తి-అమరావతి

లోక్‌సభ, శాసనసభలకు జరగబోయే ఎన్నికలకు నిర్వహించే పోలింగ్ బూత్‌ల వద్ద బ్రీత్ ఎనలైజర్స్ ఏర్పాటుచేసి మద్యం సేవరించని వారినే ఓటింగ్‌కు అనుమతించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులివ్వాలంటూ జనవాహిని పార్టీ కార్యదర్శి ఎం శివరామ్ సుందర్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంలో కోరారు. ఈ వ్యాజ్యాన్ని అత్యవసరంగా విచారణ చేపట్టాలని సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్‌ను పిటిషనరు తరపున న్యాయవాది డిఎస్ఎన్‌వి ప్రసాదబాబు కోరారు. బుధవారం విచారణ చేపడతామని డివిజన్ బెంచ్ ప్రకటించింది.

గెలుపునకు నాలుగు పరుగుల దూరంలో..

క్వార్టర్స్‌లో మధ్యప్రదేశ్ చేతిలో ఆంధ్ర అనూహ్య ఓటమి

ఇండోర్: రంజీ ట్రోఫీ క్వార్టర్‌ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు పరాజయాన్ని చవిచూసింది. మధ్యప్రదేశ్ నిర్దేశించిన 170పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గెలుపుకు చేరువై కేవలం 4 పరుగుల దూరంలో ఓటమిపాలైంది. చివరి వరకు పోరాడిన రికీ భుయ్ బృందం.. 170 పరుగుల లక్ష్యానికి ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆంధ్ర 165పరుగులకే ఆలౌట్ అయింది. ఈ ఓటమితో రంజీ ట్రోఫీ 2023-24లో ఆంధ్ర జట్టు ప్రయాణం ముగిసింది. టాస్ ఓడిన ఆంధ్ర జట్టు ముందుగా బౌలింగ్ చేసి.. తొలి ఇన్నింగ్స్‌లో మధ్యప్రదేశ్‌ను 234 పరుగులకు ఆలౌట్ చేసింది. యష్ దూబే(64) టాప్ స్కోరర్. ఆంధ్ర బౌలర్లు కేవీ శశికాంత్ నాలుగు, నితీశ్ రెడ్డి మూడు వికెట్స్ పడగొట్టారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర 172 పరుగులకే ఆలౌట్ అయింది. రికీ భుయ్ 32, కరణ్ షిండే 38 ఫర్వాలేదనిపించారు. మాజీ కెప్టెన్ హనుమ విహారి(14) నిరాశపరిచాడు. మధ్యప్రదేశ్ బౌలర్లలో అనుభవ్ అగర్వాల్, కుమార్ కార్తికేయ తలో మూడు వికెట్లు పడగొట్టారు. దీంతో ఆంధ్ర 62 పరుగులు వెనుకబడింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మధ్యప్రదేశ్ 107 ఆలౌట్ చేసింది. హిమాన్షు మంత్రి (43) ఒక్కడే పోరాడాడు. నితీశ్ రెడ్డి నాలుగు వికెట్లు పడగొట్టాడు. దీంతో ఆంధ్ర 170 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఛేదించాల్సి వచ్చింది. ఆదివారం మూడో రోజు ఆట ముగిసే సరికి 4 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఆంధ్ర.. సోమవారం హనుమ విహారి (43), కరణ్ షిండే (5) త్వరగా అవుటయ్యారు. అశ్విన్ హెబ్బర్ (22) పోరాడినా.. మిగతా వాళ్ల నుంచి సహకారం లభించలేదు. గిరినాథ్ రెడ్డి (15) పోరాడినా తృటిలో విజయం చేజారింది. ఈ విజయంతో మధ్యప్రదేశ్ సెమీఫైనల్లో అడుగుపెట్టింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68